

కరీంనగర్ వార్త


కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 15, నవంబర్ 2026 16 పేజీలు

మత ఘర్షణలకు భారీ కుట్ర?..



16లో



2లో

ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల

బీమా భరోసా

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు నవంబర్ 19న శ్రీకారం

జగిత్యాల జిల్లాలో 2,83,458 కుటుంబాలకు ప్రయోజనం

అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయి నప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుడుతోంది. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో రూ.5 లక్షల బీమా మొత్తాన్ని అందించడం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ జీవిత బీమా రక్షణ కల్పించే దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం దేశంలోనే వినూత్న సామాజిక భద్రతా పథకంగా ప్రభుత్వం పేర్కొంటోంది.

నేటి నుండే కొండగట్టు అంజన్న చందనోత్సవ ఘట్టం షురూ



శ్రీ స్వామి వారిపై 60 ఏళ్లుగా ఉన్న చందనం తొలగింపు

హోమాలు, జపాలు, పారాయణాలతో అంకురార్పణకు సిద్ధం

20 వరకు ఆలయంలో మూలమూర్తి దర్శనం రద్దు

21 నుండి శ్రీ స్వామివారి నిజరూప దర్శనాలు

ఉత్సవాల సందర్భంగా 20 వరకు ఆర్జిత సేవలు రద్దు

ధాన్యం దళారుల పాలేనా?

ప్రభుత్వ కొనుగోళ్లకు ప్రై "వేటు"కాంటా?.. తీవ్రంగా నష్టపోతున్న రైతులు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలో రైతుల పండించిన వరి ధాన్యం దళారుల పాలు చేరుతోంది, ప్రభుత్వం 7 రకాల సన్న వరి సాగు చేయాలని నిర్దేశించగా, మండలంలో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోగా, మరోవైపు రైతుల పంట దిగుబడి కూడా తగ్గిపోయింది, దీంతో వరి పంట రైతు ఆదాయం కూడా తగ్గిపోయింది, అయితే ఇదే అదునుగా కొందరు వ్యాపారులు అమాంతం సన్న వడ్లకు రేట్లు పెంచి రైతుల పొలం దగ్గరే కోతలు కాగానే వడ్లను కొనుగోలుకు తెరలేపారు. ముందుగా సాగు చేసిన రైతులు కోతలు ప్రారంభంతో వడ్ల ధర పెంచి ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయడం సంతోషపడ్డ రైతులు ఆ తర్వాత వ్యాపారులు సిండికేట్ మారి రైతులకు మొండి చేయి చూపుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి,



3లో

కొనుగోలు కేంద్రాలు తెరిచి..

చేతులు దులుపుకున్నారు!

పది రోజులైనా ఒక్క గింజ కొనుగోలు చేయని వైనం

మిల్లుల అలాట్‌మెంట్ రాలేదంటున్న అధికారులు

కేంద్రాల్లోనే ధాన్యం కుప్పలు.. వర్షం వస్తే నష్టమే

దళారుల చేతుల్లోకి ఇప్పటికే వందల క్వింటాళ్లు?



5లో

చిగురుమామిడి, ప్రభాతవార్త: రైతులు పంట చేతికొచ్చి కొనుగోలు కేంద్రాల వైపు చూస్తుంటే.. అధికారులు మాత్రం ప్రారంభోత్సవాలతో సరిపెట్టారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చిగురుమామిడి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దాదాపు పది రోజులు

ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల బీమా భరోసా

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు నవంబర్ 19న శ్రీకారం

జగిత్యాల జిల్లాలో 2,83,458 కుటుంబాలకు ప్రయోజనం

అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంకు శ్రీకారం చుడుతోంది. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో రూ.5 లక్షల బీమా మొత్తాన్ని అందించడం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ జీవిత బీమా రక్షణ కల్పించే దిశగా చేపడుతున్న ఈ కార్యక్రమం దేశంలోనే వినూత్న సామాజిక భద్రతా పథకంగా ప్రభుత్వం పేర్కొంటోంది.

కుటుంబ పెద్దకు రక్షణ.. కుటుంబానికి భరోసా

కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబంపై ఆర్థిక భారం పడుతుంది. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, వైద్యం, ఇతర అత్యవసర ఖర్చులు భారంగా మారుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబం ఇతరులపై ఆధారపడకుండా కొంతవరకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ.5 లక్షల బీమా మొత్తం ఉపయోగపడనుంది. ముఖ్యంగా రోజువారీ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు, చిన్నచిన్న ఉపాధి పనులపై ఆధారపడే కుటుంబాలకు ఈ పథకం సామాజిక భద్రతా కవచంగా నిలవనుంది.కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్న సందర్భంలో బీమా రక్షణ ఎవరికి కల్పించాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది. కుటుంబ ఆదాయంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న వ్యక్తి, ఆయనపై ఆధారపడుతున్న కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబ పోషణలో కీలకంగా ఉన్న వ్యక్తి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని బీమా కోసం వ్యక్తిని ఎంపిక చేసుకోవచ్చు.

నామినీ ఎంపికలో కుటుంబానికే స్వేచ్ఛ

పథకంలో నామినీ ఎంపికకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. బీమా పొందే వ్యక్తి తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని లేదా పలువురిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. నామినీల పేర్లు, వారి సంబంధాలు, ఆధార్ వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, బీమా మొత్తంలో వాటాల పంపిణీ వంటి అంశాలను నమోదు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నమోదు పూర్తయిన అనంతరం వివరాలను మరోసారి పరిశీలించి కుటుంబ సభ్యుల అంగీకారంతో ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

ఆధారంగా ఆధార్ వివరాలు

పథకానికి అర్హులను గుర్తించే సమయంలో ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా పరిగణించనున్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హుల వివరాలను సేకరించనున్నారు. అర్హుల గుర్తింపులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది వివరాలను పరిశీలించనున్నారు.

14 నుంచి 18 వరకు అవగాహన

పథకం ప్రారంభానికి ముందు నవంబర్ 14 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డప్పు చాటింపు, దండోరా, ఇంటింటి ప్రచారం ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లోనూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పథకం ఉద్దేశం, అర్హతలు, వయోపరిమితి, బీమా మొత్తం, బీమా పొందే వ్యక్తి ఎంపిక, నామినీ వివరాలు, నమోదు విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

19 నుంచి ప్రత్యేక నమోదు కేంద్రాలు

నవంబర్ 19న పథకం ప్రారంభమైన అనంతరం గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. అర్హులైన కుటుంబాల నుంచి వివరాలు సేకరించి డిజిటల్ విధానంలో నమోదు చేయనున్నారు. కుటుంబ సభ్యులు ఎంపిక చేసిన బీమా పొందే వ్యక్తి వివరాలతో పాటు నామినీ వివరాలు, వాటాల పంపిణీ నిష్పత్తి తదితర అంశాలను పక్కాగా నమోదు చేయనున్నారు. నమోదు సమయంలో కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకోవడంతో పాటు నమోదు చేసిన వివరాలను వారికి మరోసారి చదివి వినిపించి నిర్ధారించనున్నారు.

జగిత్యాలలో 2.83 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

జగిత్యాల జిల్లాలో పథకం అమలుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో అర్హుల గుర్తింపు, అవగాహన, నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 2,83,458 కుటుంబాలకు పథకం ప్రయోజనం చేకూరేలా ప్రణాళిక సిద్ధం చేశారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో 385 గ్రామ పంచాయతీల ద్వారా 2,01,038 కుటుంబాలకు, ఐదు మున్సిపాలిటీల పరిధిలోని 136 వార్డుల ద్వారా 82,420 కుటుంబాలకు పథకంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలను కలిపి మొత్తం 521 పంచాయతీలు, వార్డుల పరిధిలో ప్రచారం, నమోదు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కష్టకాలంలో కొండంత అండ

కుటుంబ పెద్దను కోల్పోయిన విషాదాన్ని ఏ ఆర్థిక సాయమూ భర్తీ చేయలేనప్పటికీ, ఆ సమయంలో కుటుంబం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లకుండా నిలబెట్టేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పిల్లల విద్య, కుటుంబ పోషణ, అత్యవసర అవసరాలకు రూ.5 లక్షల బీమా మొత్తం కొంతవరకు ఆసరాగా నిలవనుంది.సంక్షేమ పథకాలతో పాటు సామాజిక భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి కుటుంబానికీ ఆర్థిక రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నేటి నుండే కొండగట్టు అంజన్న చందనోత్సవ ఘట్టం షురూ

శ్రీ స్వామి వారిపై 60 ఏళ్లుగా ఉన్న చందనం తొలగింపు

హోమాలు, జపాలు, పారాయణాలతో అంకురార్పణకు సిద్ధం

20 వరకు ఆలయంలో మూలమూర్తి దర్శనం రద్దు

21 నుండి శ్రీ స్వామివారి నిజరూప దర్శనాలు

ఉత్సవాల సందర్భంగా 20 వరకు అన్ని ఆర్జిత సేవలు రద్దు

మల్యాల ,ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో 60 ఏళ్ల తర్వాత చేపడుతున్న చందనోత్సవ మహత్తర కార్యక్రమం భక్తుల పాలిట మహాభాగ్యం సంతరించనుంది, ఆలయ చరిత్రలోనే అతిపెద్ద ఉత్సవంగా నిలుస్తున్న శ్రీ స్వామివారి చందనం తొలగింపు కార్యక్రమం ద్వారా భక్తులకు పవనసుతుడైన అంజన్న నిజరూప దర్శన భాగ్యం పొందనున్నారు, ఈ అపురూప ఘట్టం ఆదివారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజులు కొనసాగనుంది, కొండగట్టు ఆలయ చరిత్రలో 60 ఏళ్ల అనంతరం చేపడుతున్న అద్భుతమైన ఈ చందనోత్సవ కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక అద్భుతమైనదని ,కొండగట్టు ఆంజనేయ స్వామి పై కప్పబడిన చందనం తొలగించి అనంతరం నిజరూప దర్శనం కల్పించడం భక్తుల పాలిట వరం గా భావిస్తున్నారు, ఈ అపురూప ఘట్టం లో భాగంగా నేడు ఆలయంలో కళావరోహణం, బాలాలయ ఏర్పాటుతో చందనోత్సవ కార్యక్రమాలకు అంకురార్పణ చేపడుతారు, ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలోని మూలవిరాట్ దర్శనాలు నిలిపివేస్తారు, స్వామి వారిపై కప్పబడిన చందనం శాస్త్రోక్తంగా ఆలయ సాంప్రదాయ రీతిలో జి ఆర్ సాంగులు వేద పండితుల ఆధ్వర్యంలో తొలగిస్తారు, ఈ ఐదు రోజులు ఆలయంలో మూలవిరాట్ దర్శనం నిలిపివేస్తున్నందున ప్రత్యామ్నాయంగా బాలాలయంలో కలపతో చెక్కబడిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని దర్శనం కల్పిస్తారు, ఈనెల 21న మహా సంప్రోక్షణ హోమాలు జపాలు పారాయణాలు అనంతరం శ్రీ స్వామివారి నిజరూప దర్శనం కల్పిస్తారు, శ్రీ ఆంజనేయ స్వామి వారి నిజరూపం చూడడం భక్తులు అదృష్టంగా భావిస్తున్నారు, నేను ఎలా 21 నుండి శ్రీ స్వామివారి మూలావిరాట్ నిజస్వరూప దర్శనాలకు అనుమతి కల్పించడం జరుగుతుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు, అయితే 40 రోజులు స్వామివారి అసలు రూపం దర్శించుకునేందుకు డిసెంబర్29 మంగళవారం వరకు భక్తులకు అందుబాటులో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు కూడా ఈవో అంజన రెడ్డి తెలిపారు, అయితే చందనోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆలయంలో ఈనెల 20 వరకు ఐదు రోజులపాటు ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు తిరిగి 21 నుండి యధావిధిగా అనుమతిస్తామని ఆయన పేర్కొన్నారు, కాగా, 60 ఏళ్ల అనంతరం ఆలయ చరిత్రలోనే వైభవంగా నిర్వహిస్తున్న ఈ చందనోత్సవం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్పీకర్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు ఆహ్వానించినట్లు కూడా ఈవో తెలిపారు, భక్తులు శ్రీ స్వామివారిని దర్శించు కొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈ వో అంజనా రెడ్డి కోరారు







ధాన్యం దళారుల పాలేనా? ?

ప్రభుత్వ కొనుగోళ్లకు పై "వేటు "కాంటా?

తీవ్రంగా నష్టపోతున్న రైతులు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలో రైతుల పండించిన వరి ధాన్యం దళారుల పాలు చేరుతోంది, ప్రభుత్వం 7 రకాల సన్న వరి సాగు చేయాలని నిర్దేశించగా, మండలంలో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోగా, మరోవైపు రైతుల పంట దిగుబడి కూడా తగ్గిపోయింది, దీంతో వరి పంట రైతు ఆదాయం కూడా తగ్గిపోయింది, అయితే ఇదే అదునుగా కొందరు వ్యాపారులు అమాంతం సన్న వడ్లకు రేట్లు పెంచి రైతుల పొలం దగ్గరే కోతలు కాగానే వడ్లను కొనుగోలుకు తెరలేపారు. ముందుగా సాగు చేసిన రైతులు కోతలు ప్రారంభంతో వడ్ల ధర పెంచి ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయడం సంతోషపడ్డ రైతులు ఆ తర్వాత వ్యాపారులు సిండికేట్ మారి రైతులకు మొండి చేయి చూపుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి, మరోవైపు జె ఎస్ ఆర్ వడ్ల 4,500 ప్రైవేట్ లోనే రైతులకు మంచి ధర పలుకుతుందని ప్రభుత్వం కూడా గొప్పలు చెబుతూ వచ్చింది, తెలంగాణ సోనా 3300 కొనుగోడు చేసి ఆశలు రేకెత్తించిన దళారులు ఇప్పుడు 2500 వరకే మోగ్గు చూపుతున్నారనీ రైతులు వాపోతున్నారు, కోతలు మొదలై వడ్ల తేమ తో సంబంధం లేకుండా కొంటున్నామన్న స్నేహ తో దళారులు, వ్యాపారులు తక్కువ ధర పలుకుతున్నారని, మరోవైపు అమ్ముదాం అన్నా ఐకెపి సెంటర్లు ఇంకా గ్రామాల్లో చేర్చుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దళారులు ధాన్యం కొన్న కూడా నగదు చెల్లించడం లేదని నెలరోజుల వాయిదా చీటీ రాస్తున్నారని వారు వాపోయారు, నగదు కావాలంటే రెండు శాతం క్యాష్ కటింగ్ విధిస్తున్నారని, గత్యంతరం లేక దళారులకే చెప్పిన ధరకు అమ్మాల్సి వస్తుందని పలువురు రైతులు తెలిపారు, మండలంలో మల్యాల, తక్కలపల్లి, పోతారం సింగిల్ విండో ఆధ్వర్యంలో మాత్రమే వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా ఐకెపి సెంటర్లు తెర్చుకోలేదు, ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు నష్టపోకుండా చూడాల్సిన అవసరం ఉంది,

రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

జిల్లా రెడ్డి ఐక్యవేదిక కన్వీనర్ నేరెళ్ల భూమరెడ్డి



7 సన్న రకాల వరి సాగు వల్ల రైతులకు భారీగా దిగుబడి తగ్గింది, ఫలితంగా దిగుబడి ఆదాయం కూడా తగ్గిపోయింది, దీనికి తోడు దళారులు సన్న రకాల ధరలను తమకు ఇష్టమైన రీతిలో కొనుగోలు చేస్తున్నారు, పైగా నెల రోజులు వాయిదా పెడుతున్నారు, దీంతో రైతులు చాలా నష్టపోతున్నారు, ప్రతి ఉత్పత్తి దారులకు ఉన్న హక్కు పండించిన పంట రైతు కు లేకపోవడం అన్యాయం, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కష్టాన్ని గుర్తించి పంటకు మద్దతు ధర పొందే హక్కును కల్పించాలి, దళారుల వ్యాపారుల సిండికేట్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి,

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



వానకాలం సీజన్ లో సన్న రకాల సాగు నిబంధనల వల్ల తక్కువ విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేసుకున్నారని, ఇప్పటికే కోతలు పూర్తయిన రైతుల వద్దకు దళారులు చేరుకొని తక్కువ ధరకు పచ్చిగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు ,ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం వల్లనే ప్రైవేటు వ్యాపారులు రంగంలో దిగారు,, అన్ని గ్రామాల్లో ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి,,

తాజా మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్

రుచి వెనుక విషం.. కరీంనగర్ హోటళ్లలో కల్తీ కలకలం!

మండి, షావర్మా ప్రియులకు షాకింగ్ న్యూస్..

నిషేధిత రంగులతో చికెన్ తయారీ

అధికారుల దాడుల్లో అరేబియన్ కిచెన్, క్వాలిటీ మండిలలో బట్టబయలైన దొల్లతనం

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలంటున్న సీపీయూఎస్ఐ-డీబీఎస్వీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : నోరూరించే మండి.. ఘుమఘుమలాడే షావర్మా.. సాయంత్రమైతే చాలు కరీంనగర్ వీధుల్లో యువత, కుటుంబాలు వీటి కోసం క్యూ కడుతుంటాయి. కానీ, ఆ రుచి వెనుక దాగి ఉన్న చేదు నిజాలు ఇప్పుడు నగరవాసుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. లాభాల వేటలో పడి కొన్ని రెస్టారెంట్లు ప్రజల ఆరోగ్యంతో ఏ విధంగా చెలగాటమాడుతున్నాయో తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత విభాగం అధికారుల తాజా తనిఖీల్లో బట్టబయలైంది.



అసలేం జరిగింది?

కరీంనగర్ జిల్లాలోని నాలుగు ప్రముఖ మండి, షావర్మా రెస్టారెంట్లపై ఆహార భద్రత అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిషేధిత పచ్చి గుడ్డు మయోనైజ్ ఎక్కడా వాడకపోవడం, కేవలం శాకాహార మయోనైజ్ మాత్రమే వినియోగిస్తుండటం కాస్త ఊరటనిచ్చే అంశం. కానీ, ఆ తర్వాత అధికారులు లోపలికి వెళ్లి చూడగా అసలు రంగు బయటపడింది.

వంటగదిలో అపరిశుభ్రత.. ఒకే ఫ్రీజర్‌లో శాకాహారం, మాంసాహారం:

నగరంలోని ఖిఅరేబియన్ కిచెన్ఖి, ఖిక్వాలిటీ మండిఖి రెస్టారెంట్ల వంటగదుల పరిస్థితి చూసి అధికారులే విస్తుపోయారు. కనీస పరిశుభ్రత లేకపోవడం, పొగ గొట్టాలు (ఎగ్జాస్ట్ ఫ్యాన్లు) నూనెతో జిడ్డుకట్టి ఉండటం నిర్వహణ లోపాన్ని ఎత్తిచూపింది. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటే.. శాకాహార, మాంసాహార పదార్థాలను వేర్వేరుగా ఉంచాల్సి ఉండగా, నిర్వాహకులు వాటిని ఒకే శీతలీకరణ యంత్రంలో (ఫ్రీజర్) కలిపి నిల్వ చేశారు.

ప్రాణాంతక రంగులతో చికెన్.. 10 కిలోల మాంసం పట్టివేత:

క్వాలిటీ మండి రెస్టారెంట్‌లో మరో తీవ్ర ఉల్లంఘన వెలుగుచూసింది. చికెన్ వంటకాలు ఆకర్షణీయంగా కనిపించడం కోసం, ప్రభుత్వం నిషేధించిన కృత్రిమ ఆహార రంగులను విచ్చలవిడిగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదకర రంగులతో తయారు చేసిన సుమారు 10 కిలోల చికెన్‌ను అధికారులు అక్కడికక్కడే పారవేసి నిర్వాహకులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు.

రంగంలోకి రాజకీయ పక్షాలు.. కఠిన చర్యలకు డిమాండ్:

ఈ ఘటనలపై ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ - దళిత బహుజన శ్రామిక విముక్తి (సీపీయూఎస్ఐ-డీబీఎస్వీ) తీవ్రంగా స్పందించింది. పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జ్ కామ్రేడ్ సి. రమేష్ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రెస్టారెంట్ల తీరుపై నిప్పులు చెరిగారు. కేవలం వ్యాపార లాభాల కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం క్షమించరాని నేరమని ఆయన మండిపడ్డారు.

ప్రభుత్వానికి, అధికారులకు ప్రధాన డిమాండ్లు:

తనిఖీలను కేవలం నాలుగు హోటళ్లకు పరిమితం చేయకుండా, జిల్లాలోని అన్ని మండి, షావర్మా కేంద్రాలు, రెస్టారెంట్లలో నిరంతర దాడులు నిర్వహించాలి. నిషేధిత రంగులు, కల్తీ పదార్థాలు వాడే యజమానులపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి. ప్రతి హోటల్‌లో ఆహార నిల్వ, పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా అమలయ్యేలా నిరంతర నిఘా పెట్టాలి. నిబంధనలు ఉల్లంఘించిన రెస్టారెంట్ల వివరాలను ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, ఆహార కల్తీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బాధ్యులపై ఉక్కుపాదం మోపాలని రమేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మరి, ఈ వరుస ఉల్లంఘనల నేపథ్యంలో అధికారులు ఇకనైనా నిరంతర తనిఖీలతో కల్తీరాయుళ్ల ఆట కట్టిస్తారా? లేదా అన్నది వేచి చూడాలి!

నేరాలు-దారుణాలు



దొంగిలించిన మోటార్ల కేసును చేదించిన పోలీసులు

ముగ్గురు మోటార్ల దొంగలను పట్టుకున్న పోలీసులు కారు..

మోటార్ల స్వాధీనం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలం పరిసర ప్రాంతాలలో రైతుల వ్యవసాయ బావుల వద్ద ఉన్న కరెంటు మోటారులను దొంగతనాలు జరిపిన కేసును చొప్పదండి పోలీసులు చేదించారు. ఈ మేరకు శనివారం చొప్పదండి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి విజయ్ కుమార్ దొంగతనాల వివరాలను తెలిపారు. గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన పంబాల నాగరాజు, పెనుగొండ ఎబిలైజర్, కోహెడ మండలం పరివేద గ్రామానికి చెందిన గువ్వ ప్రశాంతులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వీరు గతంలో కూడా జరసాలకు అలవాటు పడి జల్సాలకు అలవాటు పడి కేశవపట్నం, చిగురుమామిడి మండలాల్లో కరెంటు మోటార్లు దొంగతనాలు చేశారని వైసిపి విజయ్ కుమార్ తెలిపారు. వీరు ఉదయం పూట కారులో వచ్చి రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో వేరువేరు రోజుల్లో చొప్పదండిలోని ఎస్సారెస్పీ కెనాల్ వెంబడి 18 మోటార్లను దొంగతనం చేసి, వాటిని విడగొట్టి, రాగి తీసుకుని హైదరాబాదులోని బండ్లగూడ కు చెందిన స్క్రాప్ యజమాని అంజప్పకు అమ్మాలని టి జి 02బి 1254 స్విఫ్ట్ డిజైర్ కారులో అట్టి మోటార్ల విడిభాగాలు, రాగి వైర్లు రవాణా చేస్తున్న క్రమంలో పట్టుకున్నామని, పంబాల నాగరాజు పై గతంలో హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో ఒకటి, కోహెడ పోలీస్ స్టేషన్లో మూడు మోటార్ల దొంగతనాల కేసులు, అలాగే నాగరాజు, ఎబిలైజర్ లపై గతంలో ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో ఒక చైన్ స్నాచింగ్ కేసు ఉందని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు. వారి నుండి ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, 9 కరెంటు మోటార్లు, 30 కిలోల కాపర్ వైర్లు స్వాధీనం చేసుకున్నారు. మోటార్లు దొంగిలించిన నాగరాజు, ఎబిలైజర్, ప్రశాంతులతో పాటు దొంగిలించిన సొత్తును కొన్న కొల్లూరు అంజప్పలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు చైసిపి విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇట్టి దొంగతనాన్ని ఛేదించిన చొప్పదండి ఎస్సై రాజ్ కుమార్, కానిస్టేబుళ్లు నాగరాజు, రాజు నాయక్, సృజన్ కుమార్ లను ఏసీబీ విజయకుమార్, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్ లు అభినందించారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

ఓదెల,ప్రభాతవార్త: రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైన ఓదెల మండల బీజేపీ నాయకులను పొత్కపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని, నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రపంచ దేశాల నాయకులు ప్రశంసిస్తుంటే, రాహుల్ గాంధీ మాత్రం మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రధానమంత్రి స్థాయిని దిగజార్చేలా మాట్లాడితే బీజేపీ శ్రేణులు సహించబోవని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గద్దె దించి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, కొలనూర్ మాజీ ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మెరుపు సారంగం, బీజేవైఎం జిల్లా నాయకుడు కొంగరి అనిల్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



రాహుల్ పర్యటన వేళ బీజేపీ నేతల అరెస్ట్....

ప్రజాస్వామ్య హక్కులకు విఘాతమంటూ బీజేపీ నాయకుల ఆగ్రహం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో సుల్తానాబాద్ మండలానికి చెందిన బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం వారిని సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో తమను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా బాల గ్రామసభ

జూలపల్లి,ప్రభాతవార్త: బాలల దినోత్సవం సందర్భంగా జూలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో బాలసభ గ్రామసభ సమావేశం సర్పంచ్ పాఠకుల అనూష అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రతం ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి,విజేతలకు గ్రామపంచాయతీ పాలకవర్గం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,వార్డు సభ్యులు మామిడి శెట్టి శ్రీనివాస్, ఆవుల రాజు, మానుమండ్ల రామమ్మ, బాణాల సులోచన, పాఠకుల జోష్ణ,పంచాయతీ కార్యదర్శి అనంతుల అచ్చయ్య,ప్రతం ఆర్గనైజర్ కీర్తన జయరాజ్,మాజీ మార్కెట్ చైర్మన్ పాఠకుల అనిల్, అంగన్వాడి కార్యకర్తలు ఉమారాణి, నర్మద, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





మధుమేహంపై అవగాహనతోనే ఆరోగ్య పరిరక్షణ

కళ్యాణనగర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీ

గోదావరిఖని, ప్రభాత వార్త: ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో కళ్యాణనగర్‌లో మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. రీజియన్-6 చైర్‌పర్సన్ సోమారపు లావణ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మధుమేహం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల నేపథ్యంలో మధుమేహం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమతుల ఆహారం తీసుకోవడం, నిత్యం వ్యాయామం చేయడం, శారీరక శ్రమకు ప్రాధాన్యమివ్వడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని వివరించారు. వ్యాధి లక్షణాలు కనిపించే వరకు వేచి చూడకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు. నవంబరు నెలంతా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్స్ ఫోరం అధ్యక్షుడు బంక రామస్వామి, లయన్స్ జిల్లా మెంటార్ గంగాధర్, జోన్ చైర్‌పర్సన్లు కొమెరెవెల్లి సుధాకర్, లక్ష్మీవాణి, ప్రెసిడెంట్లు ప్రవీణ్, మహేందర్, అర్చన, రాహుల్, సునీత, భవాని, తిలక్ తదితరులు పాల్గొన్నారు.



క్రిమినల్ చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు

కోరుట్ల,టౌన్, ప్రభాత వార్త



న్యాయ వాదులందరికి ఫోరెన్సిక్ సైన్స్,ఆర్థిక నేరాలు,వైట్ కాలర్ క్రైమ్స్ మరియు నూతన క్రిమినల్ చట్టాలపై న్యాయ అవగాహన ఉండాలని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రిమినాలజీ అండ్ ఫోరెన్సిక్ సైన్స్ నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.తిరుపతి చెల్లపల్లి పేర్కొన్నారు.అఖిల భారతీయ న్యాయవాది పరిషత్ జగిత్యాల జిల్లా కోరుట్ల కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ యువజన సంఘ భవనం లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రిమినాలజీ అండ్ ఫోరెన్సిక్ సైన్స్ నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.తిరుపతి చెల్లపల్లి పాల్గొని, ఫోరెన్సిక్ సైన్స్,సమకాలీన ఆర్థిక నేరాలు,వైట్ కాలర్



క్రైమ్స్,నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సైన్స్ ప్రాముఖ్యతపై విశదీకరించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తన అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుంట శ్రీనివాస్ భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సూరక్ష సంహిత,భారతీయ సాక్ష్యా అధినియం వంటి నూతన క్రిమినల్ చట్టాల్లోని ముఖ్యమైన మార్పులు,వాటి అమలు విధానం,న్యాయవాదుల వృత్తిలో వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అఖిల భారతీయ న్యాయవాద పరిషత్ కోరుట్ల శాఖ గౌరవ అధ్యక్షులు బోయిని సత్యనారాయణ మాట్లాడుతు న్యాయవాదులు, న్యాయ విద్యార్థుల్లో నూతన చట్టాలు,సమకాలీన నేరాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భీమనాతి రఘు,ప్రధాన కార్యదర్శి చిట్యాల శివకుమార్,గట్ల ప్రకాష్,రొండి రవికుమార్,బూరుగు గణేష్,వంగల శ్రీనివాస్,బద్రి సృజన్ కుమార్,చింతకింది కిరణ్,కుందరపు వివేక్, వెగ్యారపు అనిల్,బొలిశెట్టి రాజేందర్,ఆమెటి రమేష్,రసబక్తుల రాజశేఖర్,మహిళా కార్యవ ర్గకమిటీ అల్లే పద్మకళ తో పాటు పలువురు సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కింగ్ 100 ఘన విజయం సాధించాలి

కోరుట్ల, ప్రభాత వార్త



తెలుగు చలనచిత్ర రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ నటుడు నిర్మాత టెలివిజన్ వ్యాఖ్యాత వ్యాపారవేత్త యువ సామ్రాట్ కింగ్ అక్కినేని నాగార్జున కి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభిమానుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని యువసామ్రాట్ కింగ్ అక్కినేని నాగార్జున వీరాభిమాని తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియో లో కలిసిన సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ 1986 లో విక్రమ్ చిత్రంతో కథానాయకుడిగా సినీ రంగ ప్రవేశం చేశారని నాలుగు దశాబ్దాలకు పైగా తన విలక్షణమైన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్నారని అక్కినేని నటసామ్రాట్ నాగేశ్వరరావు వారసుడిగా సినీ రంగంలో అడుగుపెట్టి, తనదైన శైలితో కింగ్‌గా అభిమానుల హృదయాల్లో చెరగని స్థానం పొంది మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన గీతాంజలి రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన శివ చిత్రాలు ఆయన సినీ ప్రయాణంలో మైలురాళ్లుగా నిలిచాయని అన్నమయ్య శ్రీరామదాసు శిరిడి సాయి వంటి భక్తిరస చిత్రాల్లో అద్భుతమైన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. ఈ సంద ర్భంగా కింగ్ అక్కినేని నాగార్జున కి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారు నటిస్తూ నిర్మించిన 100 వ చిత్రం కింగ్ 100 అఖండ విజయం సాధించాలని భవిష్యత్తులో మరెన్నో విజయాలు అందుకోవాలని కరీంనగర్ జిల్లా అక్కినేని అభిమానుల తరఫున మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జగిత్యాల జిల్లా అక్కినేని నాగార్జున అభిమానులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రంథాలయాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నవంబర్ 14న భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా లైబ్రరీ చైర్మెన్ సంఘనబట్ల దినేష్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ విజ్ఞాన సంబంధిత పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సీ బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేయటం జరిగింది. గతం లో పోటీ పరీక్షలు లైబ్రరీ విద్యార్థుల కోరిక మేరకు భోజనం వసతి కల్పించడం జరిగింది. 1కోటి రూపాయలతో లైబ్రరీ భవనం మంజూరు చేసి దాదాపు



నిర్మాణం పూర్తి చేయటం జరిగింది. విద్య తోనే వికాసం అని అన్నారు. గురుకుల పాఠశాలల్లో వసతులు లేక 200కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగింది. జిల్లా కేంద్రంలో లైబ్రరీ ప్రారంభానికి లైబ్రరీ చైర్మెన్ గారు చొరవ చూపాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధి కి నా వంతుగా నిధులు మంజూరు చేస్తా అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో డీ సి సి అధ్యక్షులు గజంగి నందయ్య ,కమిషనర్ సత్య ప్రణవ్ పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు నవీన్ రావు కౌన్సిలర్ మమత రామకృష్ణ రెడ్డి కార్యదర్శి శంకరయ్య టిపిసిసి సెక్రటరీ బండ శంకర్ సమింద్ల శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ జిల్లా యూత్ అధ్యక్షులు రాజేష్ సేవాదళ్ రాష్ట్రసెక్రటరీ ముకేష్ ఖన్నా సీనియర్ నాయకులు బండ భాస్కర్ రాచకొండ శ్రీరాములు రేపల్లె హరి కృష్ణ కౌన్సిలర్ లు చెట్టే గంగాధర్ పిట్ట ధర్మరాజు చెట్టే గంగాధర్ కూతురు రాజేష్ అఫ్రోజ్ జుంబర్తి రాజ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసరి అనిల్ మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం యూత్ నాయకులు శరత్ భార్గవ్ అంకం సతీష్ వెంకన్న ప్రసాద్ జగన్ ఈశ్వర్ శేఖర్ రాజు రమేష్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కేరళ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని కేరళ హై స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ, ప్రిన్సిపాల్ సెలెన్ భారీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ వినియోగం, మొబైల్ ఫోన్ల దుర్వినియోగం, ఆన్‌లైన్ గేమ్స్, సామాజిక మాధ్యమాల ప్రభావం ప్రతి ఒక్కరి పైన ఉందని విద్యార్థులందరూ వాటికి దూరంగా ఉంటూ చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని తల్లి దండ్రుల, గురువుల ఆశయాలను నిజం చేస్తూ వారు చూపిన మార్గంలో నడుస్తూ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సామాజిక అంశాలపై ఉపన్యాసాలు, నాటికల ద్వారా చక్కటి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం.ఏ. హాది, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరి కాల్చిన పొగతో ఘోర రోడ్డు ప్రమాదం

కోరుట్ల రూరల్ ప్రభాతవార్త





కోరుట్ల మండలంలోని మాదాపూర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామ శివారులో వరి పొలం కాల్చడంతో దట్టంగా పొగలు అలుముకోవడంతో రోడ్డు ఏర్పడకపోవడంతో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో మాదాపూర్ గ్రామానికి చెందిన డొంకేశ్వరి ప్రశాంత్ (24)అక్కడికక్కడ మృతి చెందాడు. మరో యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు

పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

నవంబర్ 19 నుంచి పింఛన్ నగదు జమ

అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం

మండలవ్యాప్తంగా 1,041 మందికి లబ్ధి

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో గల ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 286 మందితో పాటు మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలో 755 మందికి మంజూరైన పింఛన్ల ధ్రువీకరణ పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలు, మహిళలు, చేనేత, గీత కార్మికులు, ఇతర వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు నూతన పింఛన్ల మంజూరుతో ఊరట కలిగిందన్నారు. సుల్తానాబాద్ మండలవ్యాప్తంగా మొత్తం 1,041 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సాయంత్రంలోపు పింఛన్ నగదు జమ అవుతుందని స్పష్టం చేశారు. అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం: వివిధ కారణాలతో పింఛన్లు తిరస్కరణకు గురైన వారు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సూచించారు. చిన్నచిన్న సాంకేతిక సమస్యలతో పింఛన్లు రాని అర్హులను మరోసారి పరిశీలించి, రీసర్వే ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వృద్ధుల పింఛన్ల కోసం వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి మూడు, నాలుగు నెలల్లో అర్హులందరికీ పింఛన్లు అందించేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో పింఛన్ మొత్తాన్ని కూడా పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలిపారు. రైతులకు అండగా ప్రభుత్వం: రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం లేదని, రైతులకు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌తో కలిసి కృషి చేశామని వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి 24 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం: ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం



అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో తొలి విడతలో మంజూరైన ఇళ్లలో దాదాపు 800 మంది లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించారని చెప్పారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డీఆర్‌డీఏ ఏపీడీ రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్, సింగిల్ విండో చైర్మన్ల చిలుక సతీష్, అనెడి భాస్కర్‌రెడ్డి, క్లేపల్లి జానీ, మురళీధర్‌రావు, శ్రీగిరి శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్షుడు అబ్బయ్యగౌడ్, ధనాయక్ దామోదర్‌రావు, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం...

పేదల అభ్యున్నతికి కట్టుబడున్న ప్రజా ప్రభుత్వం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

19న లబ్ధిదారుల ఖాతాల్లో పింఛన్ నగదు జమ

పెద్దపల్లి మున్సిపాలిటీ, మండలానికి చెందిన 1,882 మందికి మంజూరు పత్రాల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేదలు, మహిళలు, చేనేత, గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 768 మంది, పెద్దపల్లి మండలానికి చెందిన 1,114 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన అందజేశారు. నియోజకవర్గానికి 5,124 నూతన పింఛన్లు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గానికి మొత్తం 5,124 నూతన పింఛన్లు మంజూరయ్యాయని, ఈ నెల 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 11 వేలకుపైగా పింఛన్లు మంజూరు కాగా, వాటిలో 48 శాతం అంటే 5,124 పింఛన్లు పెద్దపల్లి నియోజకవర్గానికే దక్కాయని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ 2 నుంచి 3 శాతం మందికి చిన్నచిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు మంజూరు కాలేదని, అలాంటి వారు ఆందోళన చెందవద్దని సూచించారు. సాంకేతిక లోపాలను సరిచేసి భవిష్యత్తులో వారికి కూడా పింఛన్లు అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు ఏప్రిల్ నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 34 నెలల వ్యవధిలో అర్హులకు పింఛన్లు అందిస్తామని పేర్కొన్నారు. 2,700 మందితో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో దాదాపు 2,700 మంది పేదలు ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, తహసీల్దార్ దండిగ రాజయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్, గుజ్జుల కుమార్, దొడ్డపల్లి జగదీష్, మంత్రి నర్సింగ్, మొల్మూరి కమల్, సింగిల్ విండో చైర్మన్లు, ముత్యాల నరేష్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు తెరిచి.. చేతులు దులుపుకున్నారు!

పది రోజులైనా ఒక్క గింజ కొనుగోలు చేయని వైనం

మిల్లుల అలాట్‌మెంట్ రాలేదంటున్న అధికారులు

కేంద్రాల్లోనే ధాన్యం కుప్పలు.. వర్షం వస్తే నష్టమే

దళారుల చేతుల్లోకి ఇప్పటికే వందల క్వింటాళ్లు?

చిగురుమామిడి, ప్రభాతవార్త: రైతులు పంట చేతికొచ్చి కొనుగోలు కేంద్రాల వైపు చూస్తుంటే.. అధికారులు మాత్రం ప్రారంభోత్సవాలతో సరిపెట్టారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చిగురుమామిడి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దాదాపు పది రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదు. కేంద్రాల్లో ధాన్యాన్ని తీసుకొచ్చి సిద్ధంగా ఉంచిన రైతులు కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులు మాత్రం మిల్లుల అలాట్‌మెంట్ రాలేదు అంటూ కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్భాటంగా ప్రారంభం.. కొనుగోళ్లు శూన్యం

చిగురుమామిడి మండల వ్యాప్తంగా ఈ సీజన్‌లో మొత్తం 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏడు, సింగిల్‌విండో పరిధిలో ఎనిమిది, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఐదు కేంద్రాలను ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై అట్టహాసంగా ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రైతులకు మద్దతు ధర అందుతుందని, దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని చెప్పారు. అయితే ప్రారంభోత్సవం జరిగి పది రోజులు కావస్తున్నా కొనుగోలు ప్రక్రియ మాత్రం మొదలు కాలేదు. కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు కనిపిస్తున్నా వాటిని కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

మిల్లు అలాట్‌మెంట్ రాలేదు

ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత కేంద్రాల నిర్వాహకులను వివరణ కోరగా.. ప్రభుత్వం నుంచి ఇంకా మిల్లుల అలాట్‌మెంట్ రాలేదని చెబుతున్నారు. సోమవారం లేదా మంగళవారం మిల్లుల అలాట్‌మెంట్ వస్తే కొనుగోళ్ల ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే రైతులు మాత్రం ఎప్పటివరకు వేచి చూడాలని ప్రశ్నిస్తున్నారు. పంటను కోసి రోజులు గడుస్తున్నాయని, ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి అక్కడే నిల్వ ఉంచామని చెబుతున్నారు. కొనుగోళ్ల ప్రారంభించకుండా మిల్లుల అలాట్‌మెంట్ పేరుతో జాప్యం చేయడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దళారులకు దక్కుతున్న అవకాశం

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరగకపోవడంతో దళారులు రంగంలోకి దిగుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అత్యవసర అవసరాల కోసం కొందరు రైతులు తక్కువ ధరకే ధాన్యాన్ని దళారులకు విక్రయించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో వందలాది క్వింటాళ్ల ధాన్యం దళారుల చేతుల్లోకి వెళ్లిపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర కోసం ఎదురుచూసే పరిస్థితి లేకపోవడంతో కొందరు రైతులు నష్టాన్ని భరించక తప్పడం లేదని వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాలు పేరుకే తెరిచి ఉంచి.. కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో అసలు ప్రభుత్వ మద్దతు ధర తమకు ఎప్పుడు అందుతుందో తెలియని అయోమయంలో ఉన్నారు.

వర్షం వస్తే పరిస్థితి ఏంటి?

ప్రస్తుతం కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని నిల్వ ఉంచారు. వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని అకాల వర్షం కురిస్తే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తడిసి నాణ్యత తగ్గితే కొనుగోలులో అధికారులు కొర్రిలు పెడతారేమోనని భయపడుతున్నారు. ఇప్పటికే పంట సాగు కోసం పెట్టుబడులు పెట్టి, పంటను చేతికి తెచ్చుకున్న రైతులకు కొనుగోళ్ల జాప్యం మరింత భారంగా మారుతోంది. ధాన్యం నిల్వ చేసుకునేందుకు సరైన వసతులు లేకపోవడంతో రాత్రింబవళ్లు కాపలా కాయాల్సి వస్తోందని చెబుతున్నారు.

మరో పది రోజులు ఇలాగేనా?

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పది రోజులు దాటినా కొనుగోళ్లు మొదలు కాకపోవడంతో మరో పది రోజులు గడిచినా ప్రక్రియ ప్రారంభమవుతుందా? అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. ముందస్తు ప్రణాళిక లేకుండా కేంద్రాలను ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు విమర్శిస్తున్నారు. మిల్లుల అలాట్‌మెంట్ పూర్తయ్యే వరకు రైతులు పంటను కేంద్రాల్లోనే ఉంచుకోవాల్సి వస్తే తేమ, వర్షాలు, నిల్వ సమస్యలతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అంటున్నారు.

మంత్రి ప్రత్యేక చొరవ చూపాలి

చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలకు చెందిన రైతులు ధాన్యం కొనుగోళ్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులతో సమీక్షించి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని



కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి, మిల్లుల అలాట్‌మెంట్‌ను త్వరితగతిన పూర్తి చేసి, రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంట చేతికొచ్చిన సమయంలో రైతుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం.. కొనుగోలు కేంద్రాల ప్రారంభంతోనే బాధ్యత ముగిసినట్లు వ్యవహరిస్తే చివరకు నష్టపోయేది రైతేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు ఉపాధి భరోసా..
కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్
మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్ రెడ్డి గార్డెన్స్‌లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 1,500 మందికి పైగా నిరుద్యోగ యువత, విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. వారిలో 700కు పైగా ఉద్యోగ అవకాశాలు లభించాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.. కేవలం విద్యను అందించడమే కాకుండా, చదువుకున్న యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 750 మందికి ఉద్యోగ అవకాశాలు లభించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు



వెళ్లి యువత ఇబ్బందులు పడకుండా స్థానికంగానే ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహిస్తూ వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించేలా రానున్న రోజుల్లోనూ ఇలాంటి ఉపాధి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే డా. సంజయ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను వ్యక్తిగత పనులకు వినియోగించడంపై సమగ్ర విచారణ జరిపించాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్
మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:


మెట్‌పల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తిగత పనులకు, ముఖ్యంగా కొందరిని సొంత ఇళ్లలో పనులకు వినియోగించుకున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు రైసోద్దీన్ డిమాండ్ చేశారు.ఈ మేరకు రైసోద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్‌పల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులను వ్యక్తిగత



అవసరాలకు వినియోగించుకున్న కాలానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, వారికి చెల్లించాల్సిన వేతన బకాయిలను లెక్కించాలన్నారు. సంబంధిత మొత్తాన్ని మున్సిపల్ ఖజానాకు తిరిగి జమ చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షించ కూడదని, ఈ వ్యవహారంపై పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఏలేటి రాంరెడ్డి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త



:తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ఎన్నికయ్యారు .శనివారం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రం నర్సయ్య ఎన్నికయ్యారు.జాయింట్ సెక్రటరీలుగా జగిత్యాల బార్‌కు చెందిన అందె మారుతి, కోరుట్ల బార్‌కు చెందిన సుతారి శ్రీనివాస్, ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండెల రమేష్ ఎన్నిక కాగా, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మెట్‌పల్లి బార్‌కు చెందిన నల్ల రాజేందర్ ఎన్నికయ్యారు.వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఏలేటి రాంరెడ్డి, తోట ఆంజనేయులు ఎన్నిక కావడంతో జగిత్యాల జిల్లా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

భారత్ సమ్మిట్‌తో తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపు

-కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి
బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14:

తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌పై బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలు సమంజసం కాదని బయ్యారం కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తీసుకొచ్చే కార్యక్రమాలను రాజకీయ కోణంలో చూడటం తగదని హితవు పలికారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖులు ఒకే వేదికపై సమావేశమై అభివృద్ధి, ఇతర కీలక అంశాలపై చర్చించేందుకు ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, తెలంగాణ గౌరవాన్ని పెంపొందించేందుకు చేపట్టే కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

బాలల హక్కుల పరిరక్షణపై బాలల ప్రత్యేక గ్రామసభ

గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్
మల్లాపూర్, ప్రభాతవార్త



:బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం బాలల ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ బాలల భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, గంజాయి వంటి మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించకూడదని, బాలలను పనుల్లో పెట్టుకొని వారి బాల్యాన్ని, విద్యాభ్యాసాన్ని దూరం చేయవద్దని కోరారు. బాలల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం సోమిరెడ్డి, వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్, అరికుప్పల చిన్నరాజం, ముష్కరి రమేష్, కాసవత్తుల లక్ష్మి, అల్లె లత, ఎం.డి. షబ్బీర్, భుక్యా శేఖర్, ఏనుగు లక్ష్మి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వీఓఏలు, గ్రామ ప్రజలు, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి (ఏవీఆర్) తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ఎంపీ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం

మల్లాపూర్ ప్రభాతవార్త:



ఇందూర్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సాతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయంలో ఎంపీ నిధులు రెండు లక్షల రూపాయలు మంజూరు కాక ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరి చేయించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి నాయకులు ముత్యాల గంగారాజం, బిజెపి కార్యకర్తలు, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవన్‌లో భారత తొలి ప్రధానమంత్రి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని, బాలల పట్ల ఆయనకు ఉన్న ప్రేమాభిమానాల కారణంగా నేటికీ బాలల దినోత్సవాన్ని ఆయన జయంతి రోజున జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, అజీమ్,రెబ్బాస్ మహేష్, కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి, నాయకులు అందే మారుతి బాపూజీ,నాయిని సురేష్, జెట్టి లక్ష్మణ్, పులిమామిడి ప్రవీణ్ కుమార్, పిప్పర రాజేష్, జాకీర్, ఖమ్మం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భూభారతి రీ సర్వే పనులను ఈనెల 18లోగ పూర్తి చేయాలి

ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్
ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త

:మండలంలోని కేశాపూర్, కొజన్ కొత్తూరు గ్రామాల్లో శనివారం భూభారతి పథకం కింద చేపడుతున్న భూముల రీ సర్వే పనులను తహసీల్దార్ వరప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతిని సమీక్షించి, ఈ నెల 18వ తేదీలోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సర్వేయర్లను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, జీపీఓ శ్రీనాథ్, లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు .



జనగణనలో బీసీ కులాల లెక్కలు తేల్చాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:దేశంలో పక్షులు, పశువులకు లెక్కలున్నాయి కానీ బీసీ కులాల గణన లేదని, జనవరి నుంచి చేపట్టే జనగణనలో బీసీల లెక్కలు తేల్చాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్లలోని బీసీ భవన్‌లో పట్టణ అధ్యక్షుడు తడుక కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హన్మాండ్లు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఏ పార్టీకీ చిత్తశుద్ధి లేదన్నారు. అధికార, ప్రతిపక్షాలు కలిసి రిజర్వేషన్లు అమలు చేయాలని, లేదంటే ఆయా పార్టీలను బీసీ వ్యతిరేక పార్టీలుగా ప్రకటిస్తామని హెచ్చరించారు. తమ సంఘం ఏ పార్టీకి అనుకూలం కాదని, గల్లీ నుంచి దిల్లీ వరకు బీసీల హక్కుల కోసం పోరాడుతామన్నారు. చట్టసభల్లోనూ



బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.అనంతరం సిరిసిల్ల పట్టణంలోని ఏడు వార్డులకు నూతన అధ్యక్షులను నియమించారు. 7వ వార్డుకు మెర్గు దామోదర్, 16వ వార్డుకు కోడం ఆంజనేయులు, 20వ వార్డుకు ఆల్వాల ఆంజనేయులు, 21వ వార్డుకు గాలి శ్రీనివాస్, 32వ వార్డుకు సామల తిరుపతి, 34వ వార్డుకు బూరం ఆంజనేయులు, 35వ వార్డుకు దుబాల కొండయ్యలను ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు బోయిని శ్రీనివాస్, బచ్చు ప్రసాద్, ఇల్లంతకుంట తిరుపతి, ఆంజనేయులు, జక్కని దామోదర్,

పుస్తక పఠనంతోనే వ్యక్తిత్వ వికాసంగిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 20 వరకు నిర్వహించే ఈ వేడుకలకు ప్రిన్సిపాల్ డాక్టర్ జయ శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినుల విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని దినచర్యలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. గ్రంథపాలకురాలు ఎ.మంజుల మాట్లాడుతూ.. గ్రంథాలయంలోని పోటీ పరీక్షల పుస్తకాలు, దినపత్రికలు, డిజిటల్ వనరులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా అన్నారంలో బాలల గ్రామసభ

తుంగతుర్తి . నవంబర్ 14. ప్రభాత వా

పిల్లల హక్కుల పరిరక్షణ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమిష్టి బాధ్యతతోనే బాల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు శనివారం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాలల గ్రామసభ నిర్వహించారు .చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .పిల్లల సమక్షంలో బాల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక సభను ఏర్పాటు చేసిందన్నారు .పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నతమైన మార్గంలో పయనించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ ఉపసర్పంచ్ సరిత వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు ,లావణ్య ,ఉమా, జానకమ్మ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బింగి లక్ష్మయ్య, కార్తీక్ రెడ్డి, పాల బిందెల మహేష్,అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా సరస్వతి విద్యాలయంలో ఘనంగా వేడుకలు

ఆత్మకూరు ఎం నవంబర్ 14 ప్రభాత వార్త

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం లో బాలల దినోత్సవం సందర్భంగా స్వర్గీయ జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రైటింగ్ డ్రాయింగ్ కాంపిటీషన్ నెహ్రూ గురించి ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు.అన్నారు. ,రేణుక ,ఉపేంద్ర, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఓర్పుల రాములు యాదవ్‌తో పాటు నూతన కార్యవర్గాన్ని రామోజీపేట,తిప్పాపూర్ గ్రామాల యాదవ సంఘాల సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లేశం,ప్రధాన కార్యదర్శి అజయ్,కార్యదర్శి రాజయ్య,కార్యవర్గ సభ్యుడు నరిగే శ్రీనివాస్ యాదవ్,జిల్లా ప్రచార కార్యదర్శి కేశవేణి శ్రీనివాస్ యాదవ్,రామోజీపేట అధ్యక్షుడు పలుమారి కొమురయ్య,తిప్పాపూర్ అధ్యక్షుడు దాసరి లచ్చన్నతో పాటు ఆయా గ్రామాల సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఓయూ హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ విద్యార్థులకు హాస్టళ్లు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ1, ఈ2, డీబ్లాక్ హాస్టళ్లలో విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించి, యథావిధిగా కొనసాగించాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్, టీఆర్ఎస్వీ పోరాడుతాయని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు ఎస్.కె.అప్రోచ్, ఆరెల్లి వినయ్, సదుల శేఖర్, కల్యాడపు వినయ్, వాల్సా అక్షయ్, కంభోజి హర్షిత్, అన్నడి మింటు, సందవేని వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై ఐదుగురు విద్యార్థులు

.సూర్యాపేట, నవంబర్ 14 (ప్రభాతవార్త):

రహదారి భద్రతను విస్మరించి ఒకే ద్విచక్ర వాహనంపై ఐదుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్న ఘటనను సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. వెంటనే వారిని ఆపి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఒకే ద్విచక్ర వాహనంపై పరిమితికి మించి ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని, ఇలాంటి నిరక్ష్యపూర్వక చర్యల వల్ల వాహనంపై ఉన్నవారితో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. సరదా కోసం చేసే ఇలాంటి ప్రయాణాలు ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతాయని, విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మరోసారి ఇలాంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వాహనాలు ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ యాదవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

సిరిసిల్ల వార్త

భారత్ సమ్మిట్‌పై బీజేపీ నిరసన



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల పేరుతో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు దేశ వ్యతిరేక శక్తులను ఆహ్వానించడం సరికాదని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో ఆందోళన చేపట్టి, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయో, ఎంతమందికి ఉపాధి లభించిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తే తమకు అభ్యంతరం లేదని, కానీ దేశ సమగ్రతను ప్రశ్నించే వ్యక్తులకు అంతర్జాతీయ వేదిక కల్పించడాన్ని సహించేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, వివిధ మోర్చాల, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రెయిన్ బో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



భారత తొలి ప్రధానమంత్రి పండిత జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ శనివారము నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ మహేపిష్, కరస్పాండెంట్ నాగుల శ్రీనివాస్ గౌడ్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భావి భారత నిర్మాతలు అని నెహ్రూ అన్న మాటలను గుర్తు చేశారు.విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల్లో, సాంస్కృతిక రంగాలలో కూడా రాణిస్తున్నందుకు అభినందించారు. బాలల దినోత్సవం పిల్లల భవిష్యత్తుకు, దేశ ప్రగతికి మార్గదర్శకమని, నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులని, చాచా నెహ్రూ జన్మదినం బాలలకు పర్వదినమని తెలిపారు.

సామాజిక సేవకు గాను మేడీసురేష్ కు డాక్టరేట్ ప్రదానం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

సామాజిక సేవా రంగములో గత 11 సంవత్సరాలుగా విశేష సేవలకు,సమాజానికి చేసిన కృషికి గుర్తింపుగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము గూడెం గ్రామానికి చెందిన మేడీ సురేష్ కు మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు ఫౌండేషన్ ఢిల్లీ చంద్రపాల్ చేతుల మీదుగా శనివారం అవార్డు ను ప్రదానం చేశారు.

బాలల సంక్షేమం, రక్షణే లక్ష్యంగా ధర్మారంలో ప్రత్యేక గ్రామసభ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ పరిమళ సువలత మల్లేశం ఆధ్వర్యంలో బాలల సంక్షేమంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సభలో బాలల అభివృద్ధి, ఆరోగ్యం,విద్య, భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా గ్రామసభలో చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించడం,అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం,పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం,సురక్షిత తాగునీరు,పారిశుద్ధ్య నిర్వహణ,దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక సహాయం,సామాజిక భద్రత కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. అదేవిధంగా సమాజంలో బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, చిన్నారుల అక్రమ రవాణా, వేధింపులు,హింస,మత్తు పదార్థాల



వినియోగం వంటి సామాజిక రుగ్మతలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య,మెరుగైన ఆరోగ్యం,సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు బాలల హక్కులను పరిరక్షించేందుకు గ్రామస్థాయిలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డీకొండ ప్రేమ్‌నాథ్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి,వార్డు సభ్యులు గణేశ్వర రావు,నేరెళ్ల మేఘన,కోరేపు రాజ్‌కుమార్,గిద్దె లత,పరిమళ లచ్చవ్వ, బి.సుగుణ, జి.జల,అంగన్‌వాడీ టీచర్లు, తోట గీత,సీమ జయలక్ష్మి, కారోబార్ వినోద్, గ్రామస్తులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు.వివిధ రకాల వేషధారణలతో చిన్నారులు అలరించగా, జానపద, శాస్త్రీయ, దేశభక్తి గీతాలపై ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన నృత్యాలు, వినూత్నమైన విన్యాసాలు, సృజనాత్మక ప్రదర్శనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, పోషకులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య బాలల దినోత్సవ వేడుకలు ఉల్లాస భరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... బాలలే దేశ భవిష్యత్తు, వారి చేతుల్లోనే రేపటి సమాజ నిర్మాణం ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణ,



మంచి నడవడిక, సమయపాలన, సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. పుస్తక జ్ఞానంతో పాటు ఆటలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ఆసక్తి కనబరచాలని తెలిపారు. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేరుస్తూ మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మోనిక, రజిత, సుమన్ రావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

భారత్ సమ్మిట్‌ను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

ఇది భారతదేశ వ్యతిరేకుల సమ్మిట్.

బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు.



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రమని ప్రపంచానికి చూపించడం కోసం భారత వ్యతిరేక శక్తులతో ఏర్పాటు చేసిన భారత్ సమ్మిట్ సమావేశాన్ని వ్యతిరేకిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి మాట్లాడుతూ భారత్ సమ్మిట్ సమావేశంలో పెట్టుబడుల కోసం కాకుండా ప్రజాస్వామ్యం, సామాజిక,ఆర్థిక న్యాయం, యువత, జెన్ జెడ్, సర్ ప్రక్రియ, లాంటి మొదలగు అంశాలు చర్చకు పెట్టి దేశంలో జాతీయ సమైక్యతకు భంగం కలిగించే ప్రక్రియకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టి విదేశాల నుండి 1000 మంది ప్రతి నిదులను ఆహ్వానించి ఏ రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవిలో లేని రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా పిలిచి కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకోవాలని చూస్తుందని విమర్శించారు.ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు రాహుల్ గాంధీని భారతదేశానికి కాబోయే నాయకునిగా చిత్రీకరించే ప్రయత్నాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే మీటింగ్లో రాహుల్ గాంధీ ఏ అర్హతతో పాల్గొన్నారని తెలంగాణ రాష్ట్రంలో ఒకపక్క ఎల్ నిన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రం కరువు కాటకాలతో అల్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీ స్వార్థ ప్రయోజనం కోసం భారత్ సమ్మిట్ పేరిట మీటింగ్ పెట్టి వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం లేని రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా పిలిచి రేవంత్ రెడ్డి ఢిల్లీ నాయకత్వానికి భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జగత్యాల పట్టణ అధ్యక్షులు కాశెటి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా పదాధికారులు, జిల్లా మోర్చా అధ్యక్షులు,ఫ్లోర్ లీడర్స్ వేముల శ్రీనివాస్,సిరిపురం శ్రీనివాస్, స్వరూప వేణుగోపాల్, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

అదనపు కట్నం వేధింపులకు వివాహిత బలి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

అదనపు వరకట్న వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లెలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన సజ్జనపు నీరజ,అశోక్ దంపతుల పెద్ద కుమార్తె శ్రీ విజయ కు నాలుగేళ్ల క్రితం మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన రాగుల వేణుగోపాల్‌తో వివాహమైంది.పెళ్లి తర్వాత వీరు జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లెలో నివాసం ఉంటున్నారు.అయితే,కొంతకాలంగా అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త వేణుగోపాల్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు శ్రీ విజయను వేధింపులకు గురిచేస్తున్నారు.వీరి వేధింపులు తీవ్రం కావడంతో మనస్తాపానికి గురైన శ్రీ విజయ శనివారం ఉదయం గోవిందుపల్లెలోని తన నివాసంలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది.మృతురాలి తల్లి సజ్జనపు నీరజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ సీఐ పి. కరుణాకర్ కేసు నమోదు చేశారు.జగిత్యాల డీఎస్పీ కె. పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు.

జగిత్యాల వార్త



ప్రమాదాల నివారణకు అవగాహనే కీలకం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



అవగాహనతో వ్యవహరించడం ద్వారా అగ్నిప్రమాదాలను పూర్తిగా నివారించుకోవచ్చని జగిత్యాల అగ్నిమాపక కేంద్ర లీడింగ్ ఫైర్ ఫైటర్ ఏ.మల్లేశం తెలిపారు.జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల రకాలు, వాటికి గల కారణాలు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ సిస్టమ్,విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖ అందిస్తున్న సేవలపై విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అగ్నిమాపక పరికరాల పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపడంతో పాటు,గ్యాస్ సిలిండర్ లీకేజీలను గుర్తించడం వాటిని అరికట్టే విధానాలపై తగు సూచనలు అందజేశారు. అలాగే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల హక్కుల పరిరక్షణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల కవిత స్వామిరెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొట్టాల తిరుపతిరెడ్డి,ఉపసర్పంచ్ ఎడమల సత్తిరెడ్డి,అగ్నిమాపక కేంద్ర సిబ్బంది బి. వెంకటేశ్వర్లు, ఎం.రాజేందర్,వి.రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు బండారి స్వామి, ప్రతిభ,అబీబ్, సంజు,పవన్, సంతు,తిరుపతి, అధ్యాపకులు సునీత, శ్రీలత,రాజయ్య,నర్సయ్య,శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసాంజనేయ భవాని శంకర ఆలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో గల శ్రీ శ్రీనివాసాంజనేయ, భవానీ, శంకర దేవాలయంలో కార్తీక మాసం మొదటి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, సత్సంగ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భజనలు, కీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళా భక్తులు దీపారాధన చేసి, ఉసిరి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహా హారతి, మహదాశీర్వచనం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ కార్తీక మాసంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో విశిష్టమైనదని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సత్సంగ నిర్వాహకులు భక్తులు, సత్సంగ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

క్రీడలతోనే శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం

మేయర్ కొలగాని శ్రీనివాస్.
అండర్ 17 బాల బాలికల రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను ప్రారంభించిన మేయర్.
కరీంనగర్, ప్రభాతవార్త :



శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. నగరంలోని సెయింట్ జాన్, సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలల వేదికగా నిర్వహిస్తున్న అండర్17 బాలబాలికల రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులు, కోచ్ లతో కలిసి బాస్కెట్ బాల్ పోటీలను లాంచనంగా ప్రారంభం చేశారు. మేయర్ కోర్టులో బాస్కెట్ బాల్ వేసి క్రీడలను ఉత్సాహపరిచారు. అనంతరం పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పరిచయం చేసుకొని... అభినందించారు. బాస్కెట్ బాల్ పోటీల్లో వివిధ జిల్లాల నుండి దాదాపు 240 మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ...క్రీడల్లో గెలుపోటములు సహజమని..వాటిని సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. చక్కటి నైపుణ్యంతో ఆడుతూ... క్రీడా కారులు తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షి ంచారు. బాస్కెట్ బాల్ టీంతో కలిసి ఆడే ఆట అని... టీంలో ప్రతి ఒక్క క్రీడాకారుడు టీం స్పిరిట్ తో ఆడితేనే విజయం సొంతం అవుతుందని పిలుపు నిచ్చారు. ప్రతి క్రీడాకారుడికి బాస్కెట్ బాల్ ఆటలో సమయస్ఫూర్తి చాలా ప్రధానమైందని అన్నారు. బాస్కెట్ బాల్ లో ప్రతి గోల్ ను టార్గెట్ తో చేస్తేనే చక్కటి పాయింట్లు లభిస్తాయని తెలిపారు. ఈ క్రీడలో చాకచక్యం... చురుకుదనం చాలా ప్రధానం అన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చి ప్రతి క్రీడాకారుడు చక్కటి నైపుణ్యం ప్రదర్శించి తమ తమ జట్లులకు విజయాలను చేక్కూర్చాలన్నారు. ప్రతి క్రీడలో గెలుపు, ఓటములు సహజం అన్నారు. క్రీడలో చక్కటి మెలకువలతో క్రీడాకారుడు నైపుణ్యం ప్రదర్శించాలన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు క్రీడాకారులు ఎదగాలన్నారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా క్రీడాకారులు ప్రతి స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని... జిల్లాకు మంచి పేరు తీస్కరావాలని కోరారు. ప్రభుత్వాలు కూడ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా పెద్ద ఎత్తున క్రీడలను ప్రోత్సహిస్తున్నామని... ప్రతి వేసవి కాలంలో నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నిధులు కేటాయించి సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసి దాదాపు 28 క్రీడల్లో క్రీడాకారులకు శిక్షణ ఇస్తూ...మెలకువలు నేర్పి... క్రీడారారులను తయారు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ !!గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ బన్సిలాల్, పలువురు పి. టీ లు పిడి లు, పాఠశాలల యాజమాన్యం, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లాలో గంజాయి,హుక్కా, గుట్కా,మట్కా అరికట్టాలి


గంజాయి మట్కా కేంద్రాలపై ఉక్కు పాదం మోపి బాధ్యులనుక్రఠినంగా శిక్షి ంచాలి.
సి.పి.యం.కార్యదర్శి గుడికందుల సత్యం.
కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన గంజాయి,హుక్కా, మట్కా,జిల్లా కేంద్రంలో జోరుగా విక్రయిస్తూ యువత పెడదారి పడుతుందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. నగరంలో పేకాట స్థావరాలు,మట్కా ఆన్లైన్ కేంద్రాలు జోరుగా కొనసాగిస్తూ యువత మత్తులో జోగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా పటిష్టం చేసి పేకాట స్థావరాలు, గంజాయి మాఫియా, హుక్కా కేంద్రాలపై కొరడా ఝుళి పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని నగరాన్ని డ్రగ్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. మట్కా కేంద్రాలు మధ్యతరగతి, పేద కుటుంబాల్లో కూడా చిచ్చు పెడుతున్నాయని, అనేకమంది గృహిణులు ,మహిళల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ,గుడి కందుల సత్యం ఆవేదన వ్యక్తం చేశారు,నగరంలో కేఫ్ మాటను హుక్కా కేంద్రాలు నిర్వహిస్తున్నారని ,రేకుర్తి వీపార్క్ వెనుక పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నారని పలువురు తమ దృష్టికి తీసుకువచ్చారని, పేకాటలో దొరికిన నగదు,సెల్ ఫోన్లు సీజ్ చేసి చిన్న చిన్న కేసులు పెట్టి వదిలి వేయడం మూలంగా జూదారులలో భయం పోయిందని స్థావరాలపై దాడి చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ చదివే యువత గంజాయి బారిన పడుతున్నారని పోలీసు యంత్రాంగం, జిల్లా అధికారులు స్పందించి పెట్టిన చర్యలు తీసుకొని నగరాన్ని డ్రగ్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని కోరారు.

రుచి వెనుక విషం.. కరీంనగర్ హోటళ్లలో కల్తీ కలకలం

మండి, షావర్మా ప్రియులకు షాకింగ్ న్యూస్.. నిషేధిత రంగులతో చికెన్ తయారీ
అధికారుల దాడుల్లో అరేబియన్ కిచెన్, క్వాలిటీ మండిలలో బట్టబయలైన దొల్లతనం
ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలంటున్న సీపీయూఎస్ఐ-డీబీఎస్వీ
కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త




:నోరూరించే మండి.. ఘుమఘుమలాడే షావర్మా.. సాయంత్రమైతే చాలు కరీంనగర్ వీధుల్లో యువత, కుటుంబాలు వీటి కోసం క్యూ కడుతుంటాయి. కానీ, ఆ రుచి వెనుక దాగి ఉన్న చేదు నిజాలు ఇప్పుడు నగరవాసుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. లాభాల వేటలో పడి కొన్ని రెస్టారెంట్లు ప్రజల ఆరోగ్యంతో ఏ విధంగా చెలగాటమాడుతున్నాయో తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత విభాగం అధికారుల తాజా తనిఖీల్లో బట్టబయలైంది.అసలేం జరిగింది?ఇటీవల కరీంనగర్ జిల్లాలోని నాలుగు ప్రముఖ మండి, షావర్మా రెస్టారెంట్లపై ఆహార భద్రత అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిషేధిత పచ్చి గుడ్డు మయోనైజ్ ఎక్కడా వాడకపోవడం, కేవలం శాకాహార మయోనైజ్ మాత్రమే వినియోగిస్తుండటం కాస్త ఊరటనిచ్చే అంశం. కానీ, ఆ తర్వాత అధికారులు లోపలికి వెళ్లి చూడగా అసలు రంగు బయటపడింది.వంటగదిలో అపరిశుభ్రత.. ఒకే ఫ్రీజర్‌లో శాకాహారం, మాంసాహారం:నగరంలోని ఖిఅరేబియన్ కిచెన్ఖి, ఖిక్వాలిటీ మండిఖి రెస్టారెంట్ల వంటగదుల పరిస్థితి చూసి అధికారులే విస్తుపోయారు. కనీస పరిశుభ్రత లేకపోవడం, పొగ గొట్టాలు (ఎగ్జాస్ట్ ఫ్యాన్లు) నూనెతో జిడ్డుకట్టి ఉండటం నిర్వహణ లోపాన్ని ఎత్తిచూపింది. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటే.. శాకాహార, మాంసాహార పదార్థాలను వేర్వేరుగా ఉంచాల్సి ఉండగా, నిర్వాహకులు వాటిని ఒకే శీతలీకరణ యంత్రంలో



(ఫ్రీజర్) కలిపి నిల్వ చేశారు.ప్రాణాంతక రంగులతో చికెన్.. 10 కిలోల మాంసం పట్టివేత:క్వాలిటీ మండి రెస్టారెంట్‌లో మరో తీవ్ర ఉల్లంఘన వెలుగుచూసింది. చికెన్ వంటకాలు ఆకర్షణీయంగా కనిపించడం కోసం, ప్రభుత్వం నిషేధించిన కృత్రిమ ఆహార రంగులను విచ్చలవిడిగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదకర రంగులతో తయారు చేసిన సుమారు 10 కిలోల చికెన్‌ను అధికారులు అక్కడికక్కడే పారవేసి నిర్వాహకులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు.రంగంలోకి రాజకీయ పక్షాలు.. కఠిన చర్యలకు డిమాండ్:ఈ ఘటనలపై ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ - దళిత బహుజన శ్రామిక విముక్తి (సీపీయూఎస్ఐ-డీబీఎస్వీ) తీవ్రంగా స్పందించింది. పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జ్ కామ్రేడ్ సి. రమేష్ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రెస్టారెంట్ల తీరుపై నిప్పులు చెరిగారు. కేవలం వ్యాపార లాభాల కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం క్షమించరాని నేరమని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వానికి, అధికారులకు ప్రధాన డిమాండ్లు:తనిఖీలను కేవలం నాలుగు హోటళ్లకు పరిమితం చేయకుండా, జిల్లాలోని అన్ని మండి, షావర్మా కేంద్రాలు, రెస్టారెంట్లలో నిరంతర దాడులు నిర్వహించాలి.నిషేధిత రంగులు, కల్తీ పదార్థాలు వాడే యజమానులపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి.ప్రతి హోటల్‌లో ఆహార నిల్వ, పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా అమలయ్యేలా నిరంతర నిఘా పెట్టాలి.నిబంధనలు ఉల్లంఘించిన రెస్టారెంట్ల వివరాలను ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలి.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, ఆహార కల్తీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బాధ్యులపై ఉక్కుపాదం మోపాలని రమేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మరి, ఈ వరుస ఉల్లంఘనల నేపథ్యంలో అధికారులు ఇకనైనా నిరంతర తనిఖీలతో కల్తీరాయుళ్ల ఆట కట్టిస్తారా? లేదా అన్నది వేచి చూడాలి!

కరీంనగర్ వార్త



నిరుపేద యాదవ కుటుంబానికి గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఆర్థిక సహాయం.

మృతుని కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయం అందించిన చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్,పాలకమండలి సభ్యులుకరీం నగర్ రూరల్,ప్రభాత వార్త :



మండలం మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సభ్యుడు దాడి సంపత్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి కరీంనగర్ గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ పాలకమండలి సభ్యులు అండగా నిలిచారు.సంపత్ యాదవ్ మృతి విషయం తెలుసుకున్న యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ కమిటీ సభ్యులతో కలిసి మొగ్దుంపూర్ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చైర్మన్ మల్లేశం యాదవ్ హామీ ఇచ్చారు.గ్రామ సహకార సంఘం అధ్యక్షుడు బండి మల్లయ్య యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న యూనియన్ సభ్యులు, మృతుడు సంపత్ యాదవ్‌కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని తెలుసుకుని మానవతా దృక్పథంతో స్పందించారు. చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్లు మరియు పాలకమండలి సభ్యుల సహకారంతో మృతుని కుటుంబానికి రూ.15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్లు కాల్వ సురేష్ యాదవ్, బండి మల్లయ్య యాదవ్, నాయకులు దాడి లక్ష్మణ్ యాదవ్, దాడి మల్లేష్ యాదవ్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జోన్ పరిధిలో ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు.



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జోన్ పరిధిలోని నారాయణ పాఠశాలల విద్యార్థులకు నగరంలో అట్టహాసంగా నారాయణ ప్రీమియర్ లీగ్ ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జిఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా కార్యక్రమాలు,నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ విద్యా సంస్థల్లో ప్రతి సబ్జెక్టులో విద్యార్థులకు విషయ బోధనలో ఇంటరాక్టివ్ పద్ధతిలో నేర్పిస్తున్నామని,విద్యార్థుల పాఠ్యాంశ నైపుణ్యాల మెరుగు కోసం అనుభవజ్ఞులైన నిష్ణాతులతో శిక్షణ కార్యక్రమాలు చేపట్టి తద్వారా ప్రయోజనాలు పొందేలా కృషి చేస్తున్నామన్నారు.విద్యార్థుల భవిష్యత్తు, సర్వతోముఖాభివృద్ధి కోసం నారాయణ విద్యాసంస్థల్లో కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు విద్యార్థి దశలోనే ఒత్తిడి తట్టుకునేలా మానసిక వికాస కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రెటరీ బన్సిలాల్,ఎచ్ఆర్ మోళి,డిజిఎం వెంకట రమణ రెడ్డి, ఏజిఎం చైతన్య రావు, ఆర్ఐ సత్యం రావు,పాఠశాలల ప్రిన్సిపాల్ లు,అకడమిక్ డీన్ లు,ఏఓలు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో ఘనంగా బాలల గ్రామ సభ

.జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్‌లో బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ వంతడుపుల కస్తూరి నేతృత్వంలో బాలల గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాలల విద్యాభివృద్ధి, హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, ఆరోగ్యం, పోషకాహారం, బాలల భద్రత తదితర కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సభలో సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ... విద్యార్థుల సమగ్ర వికాసంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. విద్యార్థులకు భావప్రకటన స్వేచ్ఛను ఇవ్వాలని, తద్వారా వారిలో నిగూఢంగా ఉన్న సృజనాత్మక శక్తిని బయటికి తీయాలని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, ఎవరూ ఖిడల్‌ఖి లేదా ఖిక్లెవర్‌ఖి అని ముద్ర వేయకుండా వారిలోని సృజనాత్మకతను వెలికితీస్తే వారు ఊహించనంత గొప్ప స్థాయికి ఎదుగుతారని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు చక్కటి క్రమశిక్షణతో పాటు, కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదివే తత్వాన్ని తల్లిదండ్రులు, గురువులు అలవాటు



చేయాలని సూచించారు. మారుతున్న సమకాలీన సామాజిక స్థితిగతులకు అనుగుణంగా విద్యార్థులను వ్యక్తిత్వపరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. బాల్య దశ నుంచే రక్త సంబంధాలు, స్నేహ సంబంధాలు, సామాజిక సంబంధాలు, మంచి అలవాట్లను పెంపొందించి వారిని ఉత్తమ సత్పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పుల్లా రాధ, వేల్పుల సునీల్, పాకాల ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, హైస్కూల్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, మహిళా సంఘం విఓ లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైస్ మిల్ యజమాని అరెస్ట్...రిమాండ్ కు తరలింపు.

వీణవంక, ప్రభాత వార్త



వీణవంక మండలము కోర్కల్ గ్రామములో నీ వాసవి ఇంటర్నిజేస్ వద్ద ఈ నెల 5న ఈ టి ఎఫ్ అధికారులకు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఎపి09 టి ఎ 9411 నంబర్ గల అశోక్ లీల్యాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పిడి ఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొన్నారు.అధికారుల విచారణలో వాహన డ్రైవర్ కుర్ర తిరుపతి అనే వ్యక్తి వివిధ గ్రామాల నుండి 20రూపాయలకు కిలో పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి,కోర్కల్ గ్రామ వాసవి రైస్ మిల్ యజమాని నార్ల వెంకటేశ్వర్లకు 25 రూపాయల చొప్పున విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.వెంకటేశ్వర్లు కోల్లపారాలకు దానకోసం 30 చొప్పున విక్రయించేవాడని విచారణలో తేలగా వెంకటేశ్వర్లు ను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్సై ఆవుల తిరుపతి శనివారం తెలిపారు.కాగా ఈ నిందితుడు ప్రభుత్వానికి చెందిన 12,914.83 క్వింటాళ్ల వారిధాన్యం విలువ 4,16,83,097 రూపాయలను దుర్వినియోగం, మోసం,నిత్యవసరాల వస్తువుల చట్టం కేసులో నిందితుడుగా ఉన్నాడు.ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేసే బియ్యాన్ని ఎవరైనా కొనుగోలు చేసి విక్రయిస్తే కటిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల రామన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ సీనియర్ కార్యకర్త బొడ్డు రాజేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అలాగే నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొలకాని నాగరాజు తండ్రి కొలకాని రాజయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు శనివారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. లక్ష్మీ నరసింహారావు వెంట సర్పంచులు మరాఠీ మల్లిక్, పోతురాజు భారతి నగేష్, నరేశ్ ఉప సర్పంచ్ ఎల్లయ్య సింగిల్ విండో మాజీ చైర్మన్ లు తిప్పని శ్రీనివాస్, కిషన్ రావు నాయకులు రమేష్ గౌడ్, పెంటయ్య, దుమ్ము ఆనంద్, బత్తుల కమలాకర్, తిరుపతి, శంకర్, బండి శ్రావణ్, కొమ్మనపల్లి రాజశేఖర్, మరాఠీ భూపతి, ఉప్పల అంజయ్య, సంపునూరి మురళి, బొడిగె లస్మయ్య , దేశవేణి మురళి తదితరులు ఉన్నారు.

వైభవంగా గ్రామదేవతల యాగశాలలో ప్రవేశం.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము రెడ్డిపల్లి గ్రామములో కొనసాగుతున్న గ్రామ దేవతల ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా శనివారం వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య గ్రామ దేవతలు యాగ శాలలో ప్రవేశించాయి.అంతే కాకుండా రాత్రి గ్రామ దేవతలకు మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు.గ్రామ దేవతలను స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి,ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి రాజు,ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,నమ్మిరెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అర్హత లేకున్న క్లినిక్ నిర్వహిస్తూ రోగులకు వైద్యం చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

వీణవంక,ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో ఎంబి బి ఎస్ అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ,ప్రజలకు అల్లోపతి వైద్యము అందిస్తున్న మహమ్మద్ అన్వర్ పాషాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి శనివారం తెలిపారు.వివరాల్లో కి వెళితే డిసెంబర్ 23,2025 రోజున తెలంగాణ మెడికల్ కౌన్సిల్,డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీల్లో కె బి క్లినిక్ లో ఎంబి బి ఎస్ అర్హత లేకుండానే అన్వర్ పాషా రోగులకు అల్లోపతి వైద్యం చేస్తూ,మందులు ఇస్తున్నట్లు గుర్తించారు.దీనిపై తెలంగాణ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ దండే లాలయ్య ఫిర్యాదు పై శుక్రవారం కేసు నమోదు చేసుకుని,తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై వివరించారు.

పోయిన సెల్ ఫోన్ ను అందించిన పోలీసులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని పెంజర్ కట్ట వీధిలో శుక్రవారం సాయంత్రం ఎన్ఆర్ఐ గట్టు నరహరి తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా సెల్ ఫోన్ దొరికిన వ్యక్తి ఆ ఫోన్ ను పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. కాగా పోలీసులు శనివారం నరహరి కి సెల్ ఫోన్ అందించారు. కాగా తన సెల్ ఫోన్ తనకు అప్పగించిన పోలీసులకు, ఫోన్ అందించిన వ్యక్తి కి కృతజ్ఞతలు తెలిపారు.

హుజూరాబాద్ వార్త



శ్రీ సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించు కొనిదివ్యాంగ విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అటెండర్లుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపల్ గా సూత్రపు నారాయణమూర్తి స్పెషల్ టీచర్స్ గా,మహమ్మద్ హుస్సేన్,తాళ్ల రాజు ,మిడిదొడ్డి అంజలి, అంబాల సింధు,మాటేటి రచన,బాలుర వార్డెన్ గా పల్లపు రాజకుమార్ ,కొత్తగట్టు రవి,బాలికల వార్డెన్ గా మచ్చ దీక్షిత వాచ్మెన్ గా కీర్తిసాయి, మచ్చ దీక్షిత డాన్స్ టీచర్ గా మారేపల్లి జతిన్, గుమ్మల్ల మనోజ్, అటెండర్ గామహమ్మద్ రెహానా వంట మనిషిగా వ్యవహరించారు .బాలల దినోత్సవం పురస్కరించుకొని బచ్చు శివకుమార్ భోజనంతో పాటుగా పిల్లలందరికీ బహుమతులు అందజేశారు

మడిపెల్లిలో బాలల హక్కులపై ప్రత్యేక గ్రామసభ.

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త



:జమ్మికుంట మండలంలోని మడిపెల్లిలో గ్రామంలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ పసుల(మ్యాకమల్ల)తిరుమల వెంకటేష్ అధ్యక్షతన బాలల హక్కులపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సమావేశంలో బాలల హక్కులు ప్రభుత్వ పథకాలు వారి అభివృద్ధికి అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుమల వెంకటేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల (మ్యాకమల్ల) తిరుమల వెంకటేష్,ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, పంచాయితీ కార్యదర్శి మూగల అంజిరెడ్డి, వార్డు సభ్యులు పసలగొండ శ్రీనివాస్,ఓల్లాల అంజి, రామిడి రాజమణి,ఏండి హసీనా,ఫీల్డ్ అసిస్టెంట్ బండి రంజిత్, ఎండి రహమాన్, సీఏ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


దళిత జర్నలిస్టులకు ప్రత్యేక రుణాలు ఇవ్వాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గడ్డం తిరుపతి మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రత్యేక రుణాలు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

బీజేపీ మోర్చా మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అని అన్నారు. రైతు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం అధిక స్థాయిలో ప్రారంభించి రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం పని చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మక్కాన్‌సింగ్

అంతర్గాం, ప్రభాత వార్త

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం గా పని చేస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. శనివారం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట, ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ, బ్రాహ్మణ పల్లి, ఆకెనపల్లి, ఎక్లాస్ పూర్, విస్సంపేట గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎమ్మెల్యే ఈ మేరకు మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులు పండించిన వరి పంటకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించడం తో పాటు బోనస్ ను చెల్లిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. రైతులు తమ పంటను విక్రయించిన 24 గంటలలోపు వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం తో భూగర్భ జలాలు అడుగంటి పోతున్న నేపథ్యంలో రైతు ఆరు తడి పంటలను సాగు చేయాలనీ తద్వారా ఎల్ నినో ను అందరం సమిష్టిగా ఎదుర్కొందామని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో రామగుండం



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపల్లి తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండ్యాల మహేష్,పూదరి సత్తయ్య గౌడ్, ఉరిమెట్ల రాజ లింగం,ఎంపీడీఓ తిరుపతి, మండల వ్యవసాయ అధికారి సతీష్, ఆయా గ్రామాల సర్పంచ్ లు గాదె స్రవంతి సుధాకర్, జూపాక మమత శ్రీనివాస్, దారవేణి సాయి కుమార్,గుంట బాపు, లోకేష్, నాయకులు అక్షయ్, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

దళిత సర్పంచ్ కుటుంబానికి న్యాయం చేయాలి

కులం పేరుతో దూషించి, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయాలి.. ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పుట్టపాకకు చెందిన దళిత సర్పంచ్ కన్నూరి రాజబాబు కుటుంబాన్ని కులం పేరుతో దూషించి, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడిన పోరేడ్డి తిరుపతిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేవీపీఎస్ , ఎస్ ఎఫ్ ఐ, డీ వై ఎఫ్ ఐ, వై కే ఎస్ ప్రజాసంఘాల నాయకులు శనివారం సర్పంచ్ రాజబాబు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ఘటన వివరాలు తెలుసుక ున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 8న రాజబాబు కుమారుడు అభిరామ్ మంథని నుంచి పుట్టపాకకు బైక్‌పై వస్తుండగా పోరేటి తిరుపతిరెడ్డి కారుతో ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనపై కన్నూరి తిరుపతి ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో తిరుపతిరెడ్డి ఫోన్ లాక్కొని రాజబాబు కుటుంబ సభ్యులను కులం పేరుతో అవమానకరంగా దూషించడంతోపాటు రాజబాబు తలను నరికి గ్రామంలో వేలాడదీస్తానని, చంపుతానని బెదిరించి నట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయడంతో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖతో పాటు స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా వెంటనే స్పందించాలని కోరారు. రాష్ట్రంలో దళితులకు అనుకూల ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నప్పటికీ జిల్లాలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జయరాం గ్రామ సర్పంచ్ కిరణ్‌పై దాడి, పుట్టపాకలో దళిత సర్పంచ్ కుటుంబానికి బెదిరింపులు, రాఘవాపూర్‌లో ముగ్గురు దళిత యువకులపై దాడి, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో దళిత మహిళలను ఆలయంలోకి రాకుండా అడ్డుకొని దాడి చేసిన ఘటనలను ఉదహరించారు.



ఈ ఘటనల్లో కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసు వ్యవస్థ, వారికి అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా నిందితులకు మద్దతుగా వ్యవహరిస్తున్నట్లు కనిపించడం ఆందోళనకరమన్నారు. దళితులపై దాడులు, కుల వివక్ష, ప్రాణహాని బెదిరిం పుల విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి తిరుపతిరెడ్డి అరెస్టుకు చర్యలు తీసుకోకపోతే కేవీపీఎస్ , ఎస్ ఎఫ్ ఐ, డీ వై ఎఫ్ ఐ, వై కే ఎస్ తో పాటు ఇతర ప్రజాసంఘాలు, దళిత సంఘాలను కలుపుకొని మంత్రి ఇంటిని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్, అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డీ వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు గొరెంకల సురేష్, మంథని లింగన్న చిప్పకుర్తి అరవింద్, సురేష్ పాల్గొన్నారు.

ఓదెలలో ఘనంగా బాలల గ్రామసభ

గ్రామంలో బెల్టు షాపుల నిషేధానికి ఆమోదం

ఓదెల,ప్రభాతవార్త: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓదెల మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు చిన్నపిల్లలతో కలిసి ఆయా గ్రామాల సర్పంచులు అంగన్వాడి టీచర్స్ ఘనంగా నిర్వహించారు జీలకుంటలో సర్పంచ్ రాగిడిమంగ చిన్న పిల్లలతో జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అలాగే ఓదెల మండల కేంద్రంలో సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ.. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం తొలిసారిగా బాలల గ్రామసభ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ గ్రామసభలో పిల్లల హక్కులు, వారి భద్రత, చెడు అలవాట్లకు దూరంగా ఉంచడం వంటి అంశాలపై చర్చించారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక బాధ్యత వహించాలని సర్పంచ్ సూచించారు. అలాగే గ్రామ ప్రజలు, యువత నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గ్రామంలో బెల్టు షాపుల నిషేధానికి గ్రామసభ ఆమోదం తెలిపింది. అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో చిన్నారులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఓదెలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మీమణ్, ఉపసర్పంచ్ గోపతి శ్రీలత, వార్డు సభ్యులు రాపెల్లి రాజయ్య, కొండ్ర లక్ష్మణ్, రాచర్ల అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ చింతం స్వామి, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





పెద్దపల్లి వార్త



కొనుగోలు కేంద్రాలను పాలకులు మరిచారా

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకులు మర్చిపోయారని బి ఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు నూనెటి సంపత్ యాదవులు అన్నారు మండలంలోని ఆయా గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను పార్టీ నాయకులతో కలిసి శనివారం సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు మండలంలోని ఏ కొనుగోలు కేంద్రం నుంచి ప్రభుత్వం ఒక్క గింజ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏర్పాటు చేసిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే కాంటాలు ప్రారంభించి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన రైతు కుమార్ తన ఆవేదనను వ్యక్తం చేస్తూ.. 15 రోజుల క్రితమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి పోసినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు జరగలేదని తెలిపారు. కేంద్రంలో పర్యవేక్షణ చేసే అధికారులు అందుబాటులో ఉండటం లేదని,ధాన్యం తేమశాతాన్ని సైతం పరిశీలించే వారు రావడం లేదనివాపోయారు. ధాన్యాన్ని ఆరబెట్టేందుకు పరదాల అద్దె భారం పడటంతో పాటు, వడ్ల బాగా ఎండిపోవడం వల్ల నాణ్యత దెబ్బతిని నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వారితో ఎండీ ఇబ్రహీం, నిదానవురం దేవయ్య, ఆడెపు రాజు, మర్రి మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు

పుస్తక పఠనంతో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

3వ వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్

పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకుని కష్టపడి చదవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని 3వ వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మొలుగూరి కమల్ సరస్వతీ మాతకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి గ్రంథాలయ కార్యదర్శి ఎం. కనక లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మొలుగూరి కమల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఎం. కనక లక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయం దేవాలయంతో సమానమని, ప్రతి పుస్తకం పాఠకుడికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు ఉండాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. గఫార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథపాలకులు బి. కవిత, యూనుస్ ఖాద్రి, ఎం. భారతి, సిబ్బంది చి. స్వరూప, ఆర్. సంపత్, ఎం.డి. షేర్ ఖాన్, సదానందం, పాఠకులు, పాఠకురాళ్లు పాల్గొన్నారు.



వరద కాలువ మట్టికి

సెలవు దినాల్లో రెక్కలు!

సెలవు రోజే అదునుగా అక్రమ రవాణా..

పట్టించుకోని అధికారులు?.. రోడ్లపై మట్టి కుప్పలు..

దుమ్ముతో వాహనదారుల అవస్థలు

ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా స్పందన కరవు



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలో వరద కాలువ మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు, సిబ్బంది సెలవుల్లో ఉండే రోజులను కొందరు అక్రమార్కులు అనుకూలంగా మలుచుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రెండో శనివారం సెలవు దినం కావడంతో ముత్యంపేట సమీపంలోని వరద కాలువ నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న క్రమంలో కనీస భద్రతా చర్యలు కూడా పాటించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ట్రాక్టర్లలో మట్టిని పరిమితికి మించి లోడ్ చేయడం, కవర్లు లేకుండా రవాణా చేయడంతో మార్గమధ్యలో మట్టి రోడ్డుపై జారిపడుతోంది. దీంతో రహదారులపై అక్కడక్కడా మట్టి కుప్పలుగా పేరుకుపోవడంతో పాటు దుమ్ము, ధూళి విపరీతంగా ఎగిసిపడుతోందని స్థానికులు చెబుతున్నారు.

రోడ్లపై మట్టి.. ప్రజలకు తిప్పలు

మట్టి రవాణా చేసే ట్రాక్టర్ల కారణంగా రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరిన రహదారులపై మట్టి పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఉందని చెబుతున్నారు. భారీ వాహనాలు, ట్రాక్టర్లు రాకపోకలు సాగించే సమయంలో దుమ్ము లేచి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంటున్నారు.ముఖ్యంగా రాత్రివేళల్లో రహదారిపై పేరుకుపోయిన మట్టి ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెలుతురు తక్కువగా ఉన్న సమయంలో మట్టి కుప్పలు, రోడ్డుపై జారిన మట్టి కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా..

వరద కాలువ మట్టి అక్రమ రవాణాపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్లపై మట్టి, దుమ్ము ధూళి సమస్యతో పాటు అక్రమ మట్టి తరలింపుపై మండల ప్రజావాణిలో కూడా ఫిర్యాదులు చేసినట్లు చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం లేదని విమర్శిస్తున్నారు.

సెలవు రోజే ఎందుకు?

అధికారుల పర్యవేక్షణ తక్కువగా ఉండే సెలవు దినాల్లోనే మట్టి తరలింపు మరింత పెరుగుతోందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వరద కాలువ నుంచి మట్టిని తరలించేందుకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎంత మేరకు, ఎక్కడి నుంచి ఎంత మట్టిని తరలించేందుకు అనుమతి ఇచ్చారు? అనుమతులు లేకుండానే రవాణా జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

గీతా విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

చొప్పదండి,ప్రభాతవార్త:



గీత విద్యాలయంలో బా లల దినోత్సవం . చొప్ప దండి లోని గీత విద్యా లయంలో శనివారం పండిట్ జవహర్లాల్ నె హ్రూ జయంతి సంద ర్భంగా బాలల దినోత్స వం ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం కూడా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి వారి తోటి పిల్లలకు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. శనివారం కార్యక్రమం ప్రాముఖ్యత గురించి పాఠశాల డైరెక్టర్ లింగారావు వివరిస్తూ మంచి నిబద్ధతతో కష్టపడి చదువుకొని భవిష్యత్తులో భారత దేశ భావి భారత పౌరులుగా మారి దేశాన్ని ముందుకు నడిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్షయ హైస్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



అక్షయ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం), ఆర్నకొండ గ్రామంలో బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపల్ శ్రీమతి దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్ లు, పాటలు, ఫ్యాన్సీ డ్రెస్, ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల కేరింతలు, నవ్వులతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు మాట్లాడుతూ పిల్లల నవ్వుల్లోనే దేశ భవిష్యత్తు ఉంది. చదువుతో పాటు మంచి సంస్కారం, క్రమశిక్షణ, మానవత్వం ఉంటేనే పిల్లలు గొప్ప వ్యక్తులు అవుతారు. మా అక్షయ హై స్కూల్ లో ప్రతి బిడ్డను మా సొంత బిడ్డగా భావించి చదువుతో పాటు మంచి భవిష్యత్తును అందిస్తున్నాం అని అన్నారు. ప్రిన్సిపల్ శ్రీమతి మాట్లాడుతూ నెహ్రూ కి పిల్లలంటే ఎంతో ఇష్టం. ఆయన ఆశయాలను మన పిల్లలు ముందుకు తీసుకెళ్లాలి. ప్రతి బిడ్డలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడమే మా లక్ష్యం అని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామపంచాయతీ ఆమ్లెట్ గ్రామమైన మల్లన్న పల్లి గ్రామంలో బండారి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కావడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి శనివారం మల్లన్న పల్లి గ్రామంలో శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయా న్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దళారులకు దాన్యం అమ్మి మోసపోవద్దు

మల్యాల ,ప్రభాతవార్త:

రైతులు పండించిన వరి ధాన్యం దళారుల కు అమ్మకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాసరావు కోరారు, శనివారం మండలంలోని తక్కలపల్లి సింగిల్ విండో పరిధిలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్ల తో కలిసి ప్రారంభించారు, ప్రభుత్వం రైతులకు సన్న రకాలు సాగు చేసిన రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందజేస్తుందని, వడ్లను నేరుగా ప్రభుత్వ కేంద్రాలకు తరలించాలని కోరారు, కార్యక్రమంలో మానాల, మేడం పల్లి, తక్కలపల్లి, లంబాడి పల్లి, తాటిపల్లి గ్రామ సర్పంచులు బల్మూరి పాపారావు, గాతం అంజయ్య, చీకట్ల లత, మరాటి సంధ్య సత్తన్న, లత, తో పాటు విండో డైరెక్టర్లు సీఈవో మనోజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



ధరూర్‌కు పీఏసీఎస్

ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు

అన్నదాతలకు తప్పనున్న రవాణా కష్టాలు

చైర్మన్ దామోదర్ రావు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం ధరూర్ గ్రామ రైతులకు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందు కు మంజూరు లభించినట్లు పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల ధరూర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ధాన్యం విక్రయించుకునేందుకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.రైతులు తమ పంటను అమ్ముకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన శ్రమ,రవాణా ఖర్చులు తప్పుతాయని, స్థానికంగానే ధాన్యం విక్రయించుకునే అవకాశం లభించిందని తెలిపారు.కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి,పారదర్శకంగా కొనుగోళ్లు చేపడతామని చైర్మన్ దామోదర్ రావు స్పష్టం చేశారు.

వేములవాడ వార్త

చేయూత పింఛన్లకు శ్రీకారం

లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలంలోని సంబంధిత గ్రామంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంకే మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు చేయూత పింఛన్లను అందిస్తోందని, ఈ పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,



పీఏసీఎస్ చైర్మన్ వకులాభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంకే సత్తయ్య, ఉప్పల సాగర్, అవునూరి కార్తీక్, కొడం రవి, జంకే లావణ్య, తీగల స్రవంతి, గొరై నర్సవ్వ, పెద్దపల్లి మనోజ్, సంకశాల రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాక స్రవంతి, ఆత్మ కమిటీ డైరెక్టర్ చెన్నడి శ్యామల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలల సమస్యలకు భరోసా!

మల్లారంలో బాలల గ్రామసభ.. విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక చర్చ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సర్పంచ్ సంఘం అర్పిత అధ్యక్షతన బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.గ్రామసభలో సర్పంచ్ సంఘం అర్పిత మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలల హక్కులకు భంగం కలగకుండా చూడటంతో పాటు, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అలాగే పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించాలని, పాఠశాలల్లో మెరుగైన వాతావరణం కల్పించడంతో పాటు గ్రామంలో పరిశుభ్రత, పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం వంటి సమస్యలపై అవగాహన కల్పిస్తూ బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అనంతరం విద్యార్థులు తమకు ఎదురవుతున్న సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా,



సర్పంచ్ సమాధానాలు ఇచ్చారు. విద్యార్థుల అభిప్రాయాలను, సూచనలను స్వీకరించి వాటి పరిష్కారానికి గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బాలల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వరి పంట సాగుకే రైతుల మొగ్గు

యాసంగి పంట సాగుకు సిద్ధం

అధికారుల ఎల్ నినో సూచనలు బేఖాతార్

ఇతర పంటలకు అడవి జంతువులతో తిప్పలు అంటున్న రైతులు

రుద్రంగి ప్రభాత వార్త

:ఖరీఫ్ వరి కోతలు ఇంకా పూర్తి అవకముందే యాసంగి పంటల సాగుకు రైతులు పొలాలు సిద్ధం చేసుకుంటున్నారు. బోర్లు, బావులపై ఆదారపడిన రైతులు ఇప్పటికే నారుమళ్ళు సిద్ధం చేసారు. ఎల్ నీనో ప్రభావం తీవ్రంగా ఉందని, వరి సాగుకు బదులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ప్రభుత్వ వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు చేసినప్పటికిని రైతులు మాత్రం వరి సాగు వైపే మొగ్గు చూపుతున్నారు. కొందరు రైతులు గతంలో సాగుచేసిన విస్తీర్ణంలో సగంలోనైనా యాసంగి వరినాట్లు వేసుకుందామని సాగులో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో కొందరు రైతులు నారుమళ్లు దున్నడం పూర్తిచేసుకోగా మరోకొందరు ఏకంగా నారుకు మొలకలు చల్లుకున్నారు. వరికి బదులు పప్పు ధాన్యాలు, మక్క, ఇతరాత్ర పంటలు వేస్తే అడవి జంతువులు, చిలకలు, కోతులతో పంట నష్టం ఉన్నదని, అందువల్లే నీళ్ళు ఉన్నకాడికి సగమైతే సగమాయే అని వరి పంటనే వేస్తామని రైతులు అంటున్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు



బేఖాతార్ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని, వరికి బదులుగా ఆరుతడి లేదా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్న రైతులు మాత్రం వరి సాగు వైపే మొగ్గు చూపుతున్నారు. వర్షాలు ఆలస్యమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలే సురక్షి తమని చెబుతున్నా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకూడదు. తక్కువ కాలంలో, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

కార్తీక వన మహోత్సవం ఐక్యతకు ప్రతీక: ఆది శ్రీనివాస్



వేములవాడ ప్రభాత వార్త:

కార్తీక వన మహోత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ప్రజల మధ్య ఆత్మీయత, సద్భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ప్రతాప రామకృష్ణ మున్సిపల్ చైర్మన్ పుల్కమ్ రాజు ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ గ్రామంలో బాలల గ్రామ సభ

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం బాలల గ్రామసభను నిర్వహించారు. బాల బాలికల సమస్యల గురించి. తెలుసుకొని వారికి తగిన సలహాలు. సూచనలు ఇచ్చారు.భవిష్యత్తులో ఉన్నత చదువులు అన్ని రంగాల్లో ముందుండాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాపీల శంకర్. ఉపసర్పంచ్ ఎడ్ల హరీష్. పంచాయతీ కార్యదర్శి. సందీప్. ఫీల్డ్ అసిస్టెంట్. రమేష్.ఆశ వర్కర్. మాదవి. అంగన్వాడీ ఉపాధ్యాయురాలు జల. మహిళా సభ్యులు స్వప్న. నాగరాణి 50 మంది బాలులు పాల్గొన్నారు.

రైతు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రం లో రైతు జాతీయ మహాసభ లను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి పి ఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అశోక్, మల్లయ్య,రాజయ్య,ఎల్లయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలి



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.మండలం లో నిబంధనలు బేఖాతర్ చేస్తున్న పలువురు అధికారుల పై నిఘా పెట్టాలని కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలి

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన అన్నిచోట్ల ప్రారంభించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటున్నట్లు చందుర్తి విద్యుత్ శాఖ ఏ ఈ పృథ్వి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలో విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు (లోడ్ రిలీఫ్) విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల కారణంగా ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు చందుర్తి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని.కావున విద్యుత్ వినియోగదారులు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బంది కి సహకరించాలని ఏఈ పృథ్వి కోరారు.

ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్షి ్మ నాగేశ్వరరావు అన్నారు.శనివారం సెంటినరీ కాలనీలోని సేవా భవన్ నందు టైలరింగ్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మొదలగు విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్షి ్మ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం



సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. ఇలాంటి ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి పి.రాజేశం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ టి.ప్రీతి, సేవా కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా సమన్వయకర్త కె.సుధాకర్, సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

పుట్టపాక సర్పంచ్‌ను కులం పేరుతో దూషించిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి

బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్

ముత్తారం, ప్రభాతవార్త:

పుట్టపాక గ్రామ సర్పంచ్ రాజబాబు, అతని కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోరెడ్డి తిరుపతిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఘటన జరిగి 4, 5 రోజులు అయినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ ప్రజలపై కుల వివక్షతో దాడులు జరుగుతున్నా సంబంధిత చట్టం కింద చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. కారంచేడు, నీరుకొండ, చుండూరు ఘటనల అనంతరం దళిత ఉద్యమాల పోరాటంతో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం సాధించుకున్న విషయాన్ని ప్రస్తావించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా మనువాద భావజాలం కొనసాగినంతకాలం కుల వివక్ష కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో పేదలను అణచివేస్తోందా అని ప్రశ్నించిన సంపత్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ సర్పంచ్‌పైనే కుల దూషణ జరిగితే స్థానిక ఎమ్మెల్యే, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎందుకు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు, పోలీసుల వ్యవహారశైలిపై ప్రజలు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పుట్టపాక సర్పంచ్ రాజబాబుకు న్యాయం జరిగేలా తిరుపతిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బాలల దినోత్సవ గ్రామసభ లో సర్పంచులు

రామగిరి ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచులు రేండ్ల శారద కుమారస్వామి, కొండవెన దివ్య సుధాకర్, కొండ మంజుల శ్రీనివాస్, సుంకరి మహేందర్, మంథని చంటి, ఇల్లందుల సంజీవ్, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య,వీరగోని రమాదేవి శ్రీనివాస్ అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల, నాగ పెల్లి, బేగంపేట, రాజాపూర్, చందనాపూర్, ఆదివారం పేట, బేగంపేట, ముస్త్యాల, లొంక కేసారం గ్రామపంచాయతీల కార్యాలయం వశ్దనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాలల భద్రత, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ.. పిల్లలే దేశ భవిష్యత్తు అని, వారి ఎదుగుదలే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య



అందించడంతో పాటు, వారి అభిరుచులు, ఆసక్తులు, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సమాజంపై ఉందన్నారు. బాల కార్మిక వ్యవస్థకు దూరంగా ఉంచి ప్రతి బిడ్డ బడికి వెళ్లేలా చూడాలని సూచించారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పిల్లలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.బాలల సంతోషకరమైన బాల్యం, సురక్షితమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ సమిష్టిగా కృషి చేయాలని సర్పంచ్ లు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉప్పులేటి ప్రదీప్, రత్నాకర్, స్వప్న, వెంకటేష్, ఎండి నజ్మా, వేణు, వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు,చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం ఉప్పట్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గోదావరిఖనీ వాసవి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశేపేట వెంకటమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఇదే విధంగా మరింత సహకారం అందించాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు రాహుల్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శిరీష, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 17 బాల బాలికల ఎంపిక పోటీలకు అన్యుహస్పంద

రామగిరి ప్రభాతవార్త

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 17 బాల బాలికల బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలలో జిల్లా నుంచి అన్యుహా స్పందన వచ్చిందని జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్ మణ్ తెలిపారు. ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ తో పాటు సంఘం రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్ మరియు విజయ కుమారులతో కలిసి పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడకు మంచి ఆదరణ ఉందని గతంలో ఇక్కడి నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారని అలాగే ఇప్పుడు కూడా బ్యాడ్మింటన్ క్రీడను ఒక ప్రొఫెషనల్ క్రీడగా ఎంచుకొని సాధన చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. జేఎన్టీయూ మంచి ఇండోర్ స్టేడియం



నిర్మాణం క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు జావిద్ ఖాజాబీ వెంకటేష్ ,సతీష్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



చికిత్స కోసం రూ.2.50లక్షల ఎల్ ఓ సి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దామా అంజి అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు అయ్యే ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సి ఎం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వం నుంచి సి ఎం ఆర్ ఎఫ్ కింద రూ.2.50లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆసుపత్రి సహాయకుడు ఈ ఎల్ ఓ సిని అంజి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ ఓ సిని మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా అంజి, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకునికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆరెల్లి కొమురయ్య గౌడ్ తల్లి ఆరెల్లి గట్టు మల్లు ఇటీవల మరణించారు. శనివారం కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ ఆరెల్లి కొమురయ్య గౌడ్‌ను పరామర్శించారు. ముందుగా గట్టుమల్లు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కొమురయ్య, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట అడవి శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ అనవేని హరిత తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య, వార్డు సభ్యుడు వీరబోని అజయ్ తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మెంగని సమత తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, సంరక్షణపైన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూస తిరుపతి, వార్డు మెంబర్ యార సునీత రాజిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ శ్రీపల్లి సరోజన, గ్రామ కార్యదర్శి నవ్య, ఆయా వర్కర్ అనూష తదితరులున్నారు.

ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన బ్యాగ్ తిరిగి అప్పగింత

నిజాయితీని చాటుకున్న కండక్టర్

ముత్తారం, ప్రభాతవార్త:



ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన బ్యాగ్ తిరిగి అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు కండెక్టర్. శనివారం కరీంనగర్ నుంచి మంథనికి 7128 (హెచ్ కె ఆర్ 4) నెంబర్ గల ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఓ ప్రయాణికుడు తన బ్యాగ్‌ను బస్సులో మరిచిపోయాడు. బస్సులో ప్రయాణికుడు మరిచిపోయిన బ్యాగ్‌ను కండెక్టర్ బి.రాజేశం గుర్తించారు. బ్యాగ్‌లో ఉన్న సమాచారం మేరకు ఆ ప్రయాణికుడిని మంథని ఆర్టీసీ డిపోకు పిలిపించి, తిరిగి అప్పగించాడు. తాను బస్సులో మరిచిపోయిన బ్యాగ్‌ను తిరిగి అప్పగించిన కండక్టర్ బి.రాజేశంకు సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలిపాడు. నిజాయితీని చాటుకున్న కండక్టర్‌ను తోటి కండక్టర్లు, డ్రైవర్లు అభినందించారు.

కరువు కాంగ్రెస్ తెస్తే.. కరోనా బీఆర్ఎస్ తెచ్చిందా

రసమయి విమర్శలకు బొడ్డు సునీల్ ఘాటు కౌంటర్

గన్నేరువరం, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరువు కాంగ్రెస్ తెస్తే.. కరోనా బీఆర్ఎస్ తెచ్చిందా? అని ఎద్దేవా చేశారు. శనివారం గన్నేరువరం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముదిరాజుల చెరువులకు వెళ్లాల్సిన నీటిని రసమయి బాలకిషన్ తన ఫామ్‌హౌస్‌కు మళ్లించుకుని స్విమ్మింగ్ పూల్ నింపుకుంటున్నారని సునీల్ ఆరోపించారు. చెరువులు ఎండిపోయి మత్స్యకారులు ఇబ్బందులు పడుతుంటే ఫామ్‌హౌస్‌లో మాత్రం నీళ్లు నిండుగా ఎలా ఉంటున్నాయని ప్రశ్నించారు. గన్నేరువరం మండలం ఏర్పాటై పదేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించలేదని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయని అన్నారు. గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు మంజూరైన రోడ్డు నిధులను హుజూరాబాద్ నియోజకవర్గానికి మళ్లించారని, గతంలో మండల అభివృద్ధిని పట్టించుకోని రసమయి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. పారువెల్లలో మృతి చెందిన రైతు



గంగు రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, నిరుపేద కుటుంబాలకు రూ.5 లక్షల బీమా పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై నిరాధార ఆరోపణలు చేస్తూ మండల ప్రజలను తప్పుదోవ పట్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కయ్యం సంపత్, సర్పంచులు మాదరి శ్రీనివాస్, కర్నె చంద్రయ్య, ఆరిగోత్తం గోపాల్ రెడ్డి, నందికొండ అనంతం, ఆకుల సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మైసంపల్లి తిరుపతి, దేశరాజు అనిల్, మార్గం మల్లేశం, కళ్లెం మల్లారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కేంబ్రిడ్జ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో శనివారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతి గదుల్లోకి వెళ్లి స్వయంగా పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తమ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి, ప్రిన్సిపాల్ దుంపేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర



పోషించడంతో పాటు స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానిగా, విదేశాంగ మంత్రిగా దేశానికి విశేష సేవలందించారన్నారు. చిన్నారులంటే ఆయనకు అమితమైన ప్రేమ ఉండేదని, అందుకే పిల్లలు ఆయనను ప్రేమగా చాచా నెహ్రూ అని పిలిచేవారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, సువర్ణ, నర్మద, మంజుల, మోనిక, సుధా, శ్రీమహి, కే. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాలే స్ఫూర్తిగా.. బాలల భవిష్యత్తుకు బాటలు వేయాలి

గన్నేరువరం, ప్రభాత వార్త:

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, సమాన అవకాశాలు కల్పించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.గ్రామ



అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్య, పారిశుధ్యం, తాగునీరు, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సహకారంతో మాదాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్లెం అనిత, వార్డు సభ్యులు గోవిందు సంతోష్, సంపతి మల్లేశ్వరి, భూపెల్లి రమేష్, కత్తి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, సీఏ బొల్లం లావణ్య, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఆశా కార్యకర్త రేణుక, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

పలువురిపై కేసులు నమోదు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో శనివారం రాత్రి పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఏసిపి వాసంశెట్టి మాధవి, టౌన్ సిఐ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని రద్దీ ప్రాంతాలైన అంబేద్కర్ చౌరస్తా, గాంధీనగర్ రోడ్డు, అలాగే జమ్మికుంట రోడ్డు తదితర ప్రధాన వీధుల్లో పోలీసులు బృందాలుగా ఏర్పడి వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష ్యం...ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... తాగి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలకు ముప్పే కాకుండా, ఇతరుల భద్రతకూ తీవ్ర ప్రమాదమన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని, వాహనదారులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ కొత్తపల్లి రవి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విలాసాగర్ లో పిల్లల గ్రామసభ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని విలా సాగర్ గ్రామంలో పిల్లల గ్రామసభ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు బంగారూ బాటలు వేయడానికి గ్రామస్తులందరూ కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త

నృసింహాలయంలో భక్తుల రద్దీ



ధర్మపురి, ప్రభాతవార్త:

కార్తీకమాసం శనివారం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఉదయం వేళ పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామివారిని దర్శించుకున్నారు.అలాగే అనుబంధ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీకమాసం కావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ పరీక్షల శిబిరం



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. మధుమేహ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఆహారపు అలవాట్లు, వ్యాయామంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులు సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పైడి మారుతి, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ సిందే, కోశాధికారి అప్పల రాజలింగం, లయన్స్ క్లబ్ బాధ్యులు రవీందర్, సర్జారావ్ ,నర్సయ్య, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు ఫోన్ హ్యాక్ ఖాతాలోని డబ్బులు స్వాహా

పోలీసులను ఆశ్రయించిన బాధితుడు



చందుర్తి : ప్రభాతవార్త

సైబర్ నేరగాళ్ల చేతిలో ఓ రైతు మోసపోయాడు. సామాన్య ప్రజలతో పాటు రైతులను సైతం లక్ష ్యంగా చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో నుంచిడబ్బులు కాజేస్తున్నారు. తాజాగా చందుర్తి మండల కేంద్రానికిచెందిన ఓ రైతు ఫోన్ హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు అతడి బ్యాంకుఖాతాలో నుంచి రూ 57,400 వేలను స్వాహా చేశారు.వివరాల్లోకి వెళ్లితే ... రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలకేంద్రానికి చెందిన మర్రి మహేశ్ అనే రైతులు శుక్రవారంమధ్యాహ్నం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. పోలం దున్నేందుకుట్రాక్టర్ రావడంతో ఫోన్ మోటారు సైకిల్ బ్యాగులో వేసి వెళ్లాడు.వచ్చి చూసే సరికి ఫోన్లో డిస్ ప్లై తిరుగుతున్న రింగ్ కనిపించి అప్డేట్అడిగిందని, ఆప్ డేట్ చేయడంతో డిస్ ప్లై బ్లాక్ ఆయింది.దీంతో ఆందోళనకు గురై రైతు అక్కడి నుండి నేరుగా ఫోన్ రిపేర్ షాప్ కు వెళ్లిసమస్య తీరక పోవడంతో ఆ ఫోన్లో ఉన్న సిమ్ కార్డును తీసివేశాడు. శనివారం ఉదయం అతని భార్య ఫోన్ లో సిమ్ కార్డువేసుకుని గూగుల్ పే, ఫోన్ ఆక్టివేషన్ చేసుకుని బ్యాలెన్స్ సరి చూడగా ఖాతాలో ఉన్న రూ.57.400 నగదు మాయమైంది. దీంతో బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

భారత్ సమ్మిట్‌ను వ్యతిరేకిస్తూ కరీంనగర్‌లో బీజేపీ భారీ నిరసన

తెలంగాణ చౌక్‌లో నల్లజెండాలతో ఆందోళన

రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం

పోలీసులు, కార్యకర్తల మధ్య పెనుగులాట..

బిజెపి శ్రేణుల అరెస్ట్. భారత్ సమ్మిట్ కాదు

దేశవ్యతిరేక సమ్మిట్.బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం



కరీంనగర్, ప్రభాతవార్త : హైదరాబాద్ వేదికగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘భారత్ సమ్మిట్’ను వ్యతిరేకిస్తూ కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో పెద్ద ఎత్తున చేరుకున్న నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకావడాన్ని నిరసిస్తూ బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. దిష్టిబొమ్మలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర పెనుగులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు గంటపాటు సాగిన ఈ ఆందోళనతో తెలంగాణ చౌక్ పరిసర ప్రాంతాల్లో నలువైపులా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంతో పాటు సుమారు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నది ‘భారత్ సమ్మిట్’ కాదని, అది ‘దేశవ్యతిరేక సమ్మిట్’ అని ఆయన ఆరోపించారు.దేశ ప్రధానిని, దేశ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు, రాజ్యాంగబద్ధ సంస్థలను అగౌరవపరిచే వ్యక్తులకు హైదరాబాద్‌ను వేదికగా మార్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ సర్కార్, ప్రజల దృష్టిని మరల్చడానికి ఇలాంటి సదస్సుల పేరిట రాజకీయ డ్రామాలు ఆడుతోందని, విద్రోహ శక్తులను ఏకం చేసేందుకు వస్తున్న రాహుల్ గాంధీ రాకను దేశభక్తులంతా వ్యతిరేకిస్తున్నారన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వై. సునీల్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్ రెడ్డి, గుజ్జ శ్రీనివాస్ కనమళ్ళ గణపతి, ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్,ఎర్రబెల్లి సంపత్ రావు, గాజుల స్వప్న, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు, వాసాల రమేష్, జిల్లా కార్యదర్శులు గుంజెటి శివ,కోల అశోక్, చెపూరి సత్యం, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్పొరేటర్లు వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు ఆర్టీసీ డీఎం దయాకర్ గుడ్‌న్యూస్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో టీజీఎస్ ఆర్టీసీ నెలవారీ సీజన్ టికెట్లలో (ఎంఎస్‌టి) పలు కొత్త ప్రయోజనాలను ప్రవేశపెట్టినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ టి. దయాకర్ తెలిపారు. ఈనెల 14 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త నిబంధనల ద్వారా ప్రయాణికులకు అనేక వెసులుబాట్లు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇకపై నిర్దేశిత మార్గంలో ప్రయాణించేందుకు ఎలాంటి దూర పరిమితి ఉండదని, టోల్ ఛార్జీలను గతంలో 25 రోజులకు లెక్కించగా ఇకపై 20 రోజులకు మాత్రమే వసూలు చేస్తారని తెలిపారు. మహిళలకు మరింత ఊరటనిస్తూ టోల్ ఛార్జీలను కేవలం 15 రోజులకు మాత్రమే లెక్కించనున్నట్లు వెల్లడించారు. అలాగే డీలక్స్, ఈడీలక్స్ బస్సులకు కూడా నెలవారీ సీజన్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయని, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్ నగరాల్లో పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ మినహా అన్ని సిటీ బస్సుల్లోనూ ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. పల్లె వెలుగు ఎంఎస్‌టి ఉన్నవారు ఎక్స్‌ప్రెస్, ఈఎక్స్‌ప్రెస్ బస్సుల్లో.. ఎక్స్‌ప్రెస్ ఎంఎస్‌టి ఉన్నవారు డీలక్స్ బస్సుల్లో కేవలం రూ. 20 అదనంగా చెల్లించి ప్రయాణించే అవకాశం కల్పించామన్నారు. తెలంగాణలో తమ పాస్ రూట్ కాకుండా ఇతర మార్గాల్లో సూపర్ లగ్జరీ, అంతకంటే పైబడిన సర్వీసుల్లో ప్రాథమిక ఛార్జీపై 10 శాతం రాయితీ పొందవచ్చని తెలిపారు. రెండు నెలల ఎంఎస్‌టిపై అదనంగా 5 రోజులు కలిపి మొత్తం 65 రోజులు, మూడు నెలల పాస్‌పై అదనంగా 10 రోజులు కలిపి మొత్తం 100 రోజుల గడువు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమీపంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లేదా పాస్ కౌంటర్లలో నెలవారీ పాస్‌లు పొందాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9959225924, 7382847269, 9848938181 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు డెడ్‌లైన్.. వేగం పెంచండి!

ప్రతి పనికి ప్రత్యేక గడువు.. కార్మికుల సంఖ్య పెంచాలి.

అధికారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు..

ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ కమిషనర్, కలెక్టర్ సమీక్ష..

వేములవాడ ప్రభాత వార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఆలయ విస్తరణ పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పనుల వేగాన్ని పెంచేందుకు అవసరమైన మేరకు కార్మికుల సంఖ్యను పెంచాలని స్పష్టం చేశారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై శనివారం భీమేశ్వర స్వామి ఆలయ గెస్ట్‌హౌస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్‌అండ్‌బీ సీఈ రాజేశ్వర్‌రెడ్డి, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారులు పాల్గొని ఇప్పటివరకు పూర్తయిన పనులు, పురోగతిపై సమీక్షించారు.అనంతరం సంబంధిత అధికారులతో కలిసి ఆలయ విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి పనికి ప్రత్యేక గడువు నిర్ణయించి, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లానాయక్, స్థపతులు జయేంద్రన్, గణేష్, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే అందుకే సైన్స్ ఎగ్జిబిషన్లు

జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని,నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 2026 నవంబర్ 19,20,21 తేదీలలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఉమ్మడి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల 6 నుండి 12వ తరగతి విద్యార్థులు, ఈ ప్రదర్శనలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు.ఈ ఉమ్మడి ప్రదర్శనలో భాగంగా జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన,ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన,పి.ఎం. శ్రీ పాఠశాలల సైన్స్ ఎగ్జిబిషన్లను సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.సుస్థిర,వికసిత్ భారతం కోసం విజ్ఞాన శాస్త్రం,సాంకేతికత,ఆవిష్కరణలు అనే ప్రధానాంశంతో జరిగే బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కృత్రిమ మేధస్సు,హరిత శక్తి,గణిత నమూనా, ఆరోగ్యం పరిశుభ్రత,దేశీయ వ్యవసాయ పద్ధతులు,గ్రామీణ పరివర్తన,వివత్తు నిర్వహణ అనే ఏడు ఉప అంశాలపై జూనియర్,సీనియర్ విభాగాలలో పోటీలు ఉంటాయని డీఈఓ తెలిపారు.ఒక ఎగ్జిబిట్‌కు ఒక విద్యార్థికి మాత్రమే అనుమతి ఉంటుందని,సొంతంగా రూపొందించిన వినూత్న ప్రాజెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.ఆసక్తి గల విద్యార్థులు నవంబర్ 17వ తేదీ లోపు ఆన్‌లైన్ గూగుల్ ఫారమ్ లింక్ ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. 202526 విద్యా సంవత్సరానికిగాను జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డులకు ఎంపికైన 136 మంది విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా సృజనాత్మక నమూనాలతో తప్పనిసరిగా హాజరుకావాలని,వీరికి గైర్హాజరు మినహాయింపు లేదని ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్లకు సూచించారు.వీరికి ప్రత్యేక రిజిస్ట్రేషన్ అవసరం లేదన్నారు.అలాగే ఉపాధ్యాయులు,బీఈడీ,డీఈడీ ట్రైనీ విద్యార్థులు తమ బోధనా అభ్యసన సామాగ్రిని ప్రదర్శించేందుకు జిల్లా సైన్స్ అధికారి వాట్సాప్ నంబర్‌కు వివరాలు పంపాలని కోరారు.దీంతో పాటు విద్యార్థులకు వాతావరణ చర్య కోసం స్టెమ్,అంటువ్యాధులు కాని వ్యాధులు నివారణ చర్యలు అనే అంశాలపై ఒకరోజు సెమినార్ నిర్వహిస్తామని,పాఠశాలకు ఒక విద్యార్థి చొప్పున వేదిక వద్ద నేరుగా పేర్లు నమోదు చేసుకొని పవర్ పాయింట్ లేదా చార్టుల ద్వారా పత్ర సమర్పణ చేయవచ్చని తెలిపారు.గత ఏడాది జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీలలో పాల్గొనగా,ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే జాతీయ స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు తాటిపల్లి బాలికల గురుకుల విద్యార్థిని ఎంపికవడం గర్వకారణమని డీఈఓ అభినందించారు.పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ 9440212333 ను సంప్రదించాలని కోరారు.

కరీంనగర్‌లో మత ఘర్షణలకు భారీ కుట్ర?..

గుట్టుగా ఈద్గా వద్ద రిటైనింగ్ వాల్ పనులు!

పోలీస్ స్టేషన్ ఎదురుగానే అనుమతి లేని నిర్మాణానికి తెరవెనుక బీఆర్ఎస్ హస్తం?.. నిగ్గు తేల్చాలన్న బీజేపీ

సీపీ, అదనపు కలెక్టర్ పిర్యాదు.. నాన్‌బెయిలబుల్ కేసులకు డిమాండ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ నగరంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి, అల్లర్లు సృష్టించేందుకు పక్కా పథకం ప్రకారం కుట్ర జరిగిందా? ఏకంగా 1టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగానే మున్సిపల్ అనుమతి లేకుండా సాగిన నిర్మాణ పనుల వెనుక అసలు సూత్రధారులెవరు? ఈ ఘటన వెనుక బీఆర్ఎస్ ముఖ్య నేతల హస్తముందంటూ బీజేపీ నేతలు నేరుగా పోలీస్ కమిషనర్, జిల్లా అదనపు కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయడంతో నగరంలో ఒక్కసారిగా కలకలం రేగింది. అర్ధరాత్రి కుట్రా? గుట్టుచప్పుడు కాకుండా పనులు.. వివరాల్లోకి వెళితే.. నగరంలోని అత్యంత కీలకమైన 1టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఈద్గా వద్ద మూడు రోజుల క్రితం (నవంబర్ 11న) కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హడావుడిగా కంకర, ఇసుకను దింపారు. జేసీబీ సహాయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించడమే కాకుండా, అక్కడ మొక్కలు నాటేందుకు యత్నించారు. అయితే, ఈ పనులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఎలాంటి అనుమతి లేకపోవడం, కనీసం దరఖాస్తు కూడా చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తెరుకున్న కార్పొరేషన్ అధికారులు వెంటనే తొలగించారు. బీజేపీని టార్గెట్ చేస్తూ కు? ఈ వ్యవహారంపై శనివారం బీజేపీ నేతలు అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంలను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. అదనపు కలెక్టర్, సీపీలను కలిసిన వారిలో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, కార్పొరేషన్ విప్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీను, ఉప్పరపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు ఏ విధంగా స్పందిస్తారు, విచారణలో ఎలాంటి నిజాలు బయటపడతాయన్నది ఇప్పుడు కరీంనగర్ రాజకీయ, పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయానికి క్వార్టర్ కేటాయించాలి

ఆర్ జి 3 జీఎంకు వినతిపత్రం అందజేసిన సంఘం నాయకులు

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి సంస్థ అభివృద్ధిలో సింహభాగం పాత్ర పోషిస్తున్న బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఏర్పడిన ఖిసింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ఖి (రిజిస్ట్రేషన్ నెం. 129/2017) ఆధ్వర్యంలో శనివారం రామగుండం ఏరియా3 జనరల్ మేనేజర్‌కు సుంకర మధుసూదన్ కు వినతిపత్రంఅందజేశారు.సంఘం అధ్యక్షుడు ఎ. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎన్. రమేష్ ల ఆదేశాల మేరకు ఆర్ జి 3, ఏపీఏ ఏరియాల వైస్ ప్రెసిడెంట్ తుమ్మ మధుసూదన్ ఏరియా జనరల్ సెక్రెటరీ నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఆర్ జీ3 జీఎంను కలిసి, సంఘం కార్యాలయ ఏర్పాటు కోసం క్వార్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో బీసీ ఉద్యోగుల సంక్షేమం పట్ల సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యేకంగా లైజన్ అధికారిని నియమించడంతో పాటు, సంఘానికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఇందుకు గాను ఆర్ జి 3 ఏరియాలో పనిచేస్తున్న బీసీ, ఓబీసీ ఉద్యోగులందరి తరపున యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణి బొగ్గు గనుల్లో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఓబీసీ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఈ సంఘం ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని నాయకులు స్పష్టం చేశారు. ఉద్యోగుల పదోన్నతులు, పని ప్రదేశాల్లో ఎదురయ్యే



ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో సంఘం అండగా నిలుస్తోందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయ సాధన కోసం, ఉద్యోగులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి ఐక్యతను చాటడానికి సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఆర్జీ3 ఏరియాలో వేలాది మంది బీసీ, ఓబీసీ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నప్పికీ, వారి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, సమస్యలపై చర్చించుకోవడానికి, సమావేశాలు జరుపుకోడానికి ప్రస్తుతం సంఘానికి సొంత కార్యాలయ భవనం లేదని నాయకులు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సంస్థలో పనిచేస్తున్న ఇతర సంఘాలకు కార్యాలయాలు కేటాయించిన విధంగానే, తమ సంఘానికి కూడా సెంటినరీ కాలనీలో అనువైన క్వార్టర్‌ను కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ లైసెన్ ఆఫీసర్ కన్నా కిషన్ కుమార్, ఐఇడి మురళీకృష్ణ, ఏఎస్ ఓ కోలా శ్రీనివాస్ గౌడ్ ఎస్టేట్ అధికారి కణవేణ ఐలయ్య, బత్తుల రమేష్,ఈసంపల్లి.రమేష్, మండా సురేష్, ఉయ్యాల కుమార్, రౌతు రమేష్,బుద్దే ఉదయ్, , సైండ్ల సత్యనారాయణ, గోగుల విద్యాసాగర్, బుడిగే క్రాంతి కొమ్ము వేణు గోపాల్, పెద్ది స్వామి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని పిలుపు పాఠశాల కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి

రామగిరి ప్రభాతవార్త



ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్ యమని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సెంటనరీ కాలని హిల్‌ఫోర్ట్ హై స్కూల్ బేగంపేట, సాయి ప్రగతి విద్యానికేతన్ లో నవభారత నిర్మాత భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 138వ జయంతి సందర్భంగా శనివారం బాలలదినోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత దేశ భావి భారత పౌరులని వారి ఉజ్వల భవిష్యత్తుకు చక్కటి విద్యతో పాటు నైతిక విలువలు అవసరమని అన్నారు. నెహ్రూ కి పిల్లలంటే ఇష్టమని వారి జ్ఞాపకార్థం జరుపుకునే ఈ రోజు విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా ప్రీప్రైమరీ విద్యార్థులు ఫ్యాన్సి డ్రెస్ పోటీలలో భాగంగా పిల్లలు వివిధ వేశాధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన కార్యక్రమం నకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకి వ్యాస రచన, చిత్ర లేఖనం, పాటల పోటీలు, ఫ్యాన్సి డ్రెస్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాలల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్‌ను కించపరిస్తే సహించేది లేదు

-సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్యా రవి నాయక్



బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14:

లంబాడీ బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్‌పై డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్యా రవి నాయక్ అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని బంజారా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బంజారా సమాజ ఆధ్యాత్మిక విశ్వాసాలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధాకరమని సమాజ సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. గిరిజన సమాజాల మధ్య చిచ్చుపెట్టకుండా ఐక్యతను కాపాడాలని, గిరిజనుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. తమ ఆరాధ్య దైవంపై అనుచిత వ్యాఖ్యలు కొనసాగితే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వశ్యా సాధు, బోడా రమేష్ నాయక్, మూడ్ వీరన్న నాయక్, ధరావత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చర్యలు

బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14:

బయ్యారం గ్రామ ప్రజలకు విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను సరిచేయడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న లూజ్ వైరింగ్‌ను సరిచేసే పనులను చేపట్టారు. సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ, విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు,వేలాడుతున్న విద్యుత్ తీగలను గుర్తించి వాటికి మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, తాటి జనార్దన్, బీరెడ్డి శ్రీనివాస్, పెద్ద బుజ్జి, వీరభద్రం, పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అన్నపూర్ణ మెస్ ప్రారంభించిన డాక్టర్ ప్రమీల

-పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

మరిపెడ,నవంబర్14, ప్రభాత వార్త:



మరిపెడ పట్టణ శివారులోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై మదర్సా ఎదురుగా గంధసిరి భిక్షపతి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అన్నపూర్ణ మెస్ వెజ్ అండ్ నాన్‌వెజ్ హోటల్‌ను శనివారం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ సతీమణి డాక్టర్ జాటోత్ ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె హోటల్‌ను ప్రారంభించి నిర్వాహకుడు గంధసిరి భిక్షపతికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభించిన శ్రీ అన్నపూర్ణ మెస్ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, వ్యాపార రంగంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షి ంచారు. మరిపెడ పట్టణ పరిసర ప్రాంతాల్లో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం స్థానికంగా ఉపాధి అవకాశాలు, వ్యాపార అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ కాదు... కాంగ్రెస్ పార్టీ సమ్మిట్

గార్ల,నవంబర్14,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ పేరుతో 14న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ కార్యక్రమమేనని నియోజకవర్గ బిజెపి నాయకులు గుండెబోయిన నాగమణి ఒక ప్రకటనలో ఆరోపించారు.భారత్ సమ్మిట్ అంటే భారత ప్రభుత్వ అధినంలో నిర్వహించే కార్యక్రమం దేశ ప్రధాని, భారత రాష్ట్రపతి, విదేశాంగ మంత్రి, విదేశీ వ్యవహారాల కార్యదర్శి మొదలగు వారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం. కాని వారు ఎవ్వరు లేకుండా, భారత ప్రభుత్వానికి సంబంధం లేకుండా నిర్వహించే కార్యక్రమం ఎలా భారత్ సమ్మిట్ అవుతుందని ఆమే ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీ విదేశీ వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం ఇది కాంగ్రెస్ పార్టీ సమ్మిట్ అవుతుందని, భారత్ సమ్మిట్ పేరుతో తెలంగాణ ప్రజలను దేశ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేయడమేనని పేర్కొన్నారు. భారత్ సమ్మిట్ 2026 పేరుతో 70 దేశాల నుండి వస్తున్న వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులకు పెద్ద స్టార్ హోటల్ లో భస, భోజనం చేయుట తెలంగాణ ప్రజాధనం సుమారు 100 కోట్లు వృధా చేయటమే అవుతుందని ఆరోపించారు. ఇది రాహుల్ గాంధీ మెప్పు కోసమే ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ కార్యక్రమాని భారత్ సమ్మిట్ 2026 పేరుతో నిర్వహిస్తున్నారే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీని వలన ఎలాంటి ప్రయోజనం లేదని ఆమే స్పష్టం చేశారు. ఈ కాంగ్రెస్ పార్టీ సమ్మిట్ కు అయ్యే ఖర్చు కాంగ్రెస్ పార్టీనే భరించాలని ఆమే డిమాండ్ చేశారు.

తుడుం దెబ్బ ఆధ్వర్యంలో డిసెంబర్ 9 న చలో హైదరాబాద్

ప్రభాత వార్త వాజేడు:



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తలపెట్టిన, చలో హైదరాబాద్ డిసెంబర్ 9 కార్యక్రమం అనుసరించి వాజేడు మండల అధ్యక్షుడు అట్టం శివకుమార్, అధ్యక్షన ఏర్పాటుచేసిన తుడుం దెబ్బ నాయకుల సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రేగ గణేష్ పాల్గొని, మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఏర్పాటు చేసినటువంటి హైదరాబాద్ నడిబొడ్డున భారీ బహిరంగ సభను లక్ష విల్లంబులతో విజయవంతం చెయ్యాలంటే,తుడుం దెబ్బ నాయకులు ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో పటేళ్లను, సర్పంచులను, యువత, మహిళలను కలిసి ఆదివాసులకు జరుగుతున్న విద్య, ఉద్యోగం, భూమి, ఉపాధి, పై జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ గ్రామ కమిటీలు వెయ్యాలని తెలియజేయడం జరిగింది, అరుణ్ అన్న తలపెట్టిన లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే నినాదం లంబాడి వాళ్ల గుండెల్లో భయం పుట్టి మైపత్ అరుణ్ కుమార్ అన్న మీద అక్రమ కేసులు పెడుతు సభను అడ్డుకునే ప్రయత్నాలు చేసిన తుడుం దెబ్బ ఉద్యమం ఆగదని ఆయన హెచ్చరించారు, డిసెంబర్ 9 చలో హైదరాబాద్ బహిరంగ సభకి అన్ని ఆదివాసి సంఘాల నాయకులు, ఉద్యోగులు, మహిళలు, యువత, ఆదివాసులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్య వర్గ సభ్యులు చింత మోహన్,ములుగు జిల్లా కార్య దర్శి గొంది రామ్ లక్స్ మన్, పాయం, కృష్ణ, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి, మోడెం సందీప్,ఏ యస్ యు మండల అధ్యక్షులు గొంది మోరళి,ఉపాధ్యక్షుడు అట్టం సంపత్ ఆది వాసి సీనియర్ నాయకులు బొద బోయిన సురేష్, కారం రామకృష్ణ, మోడెం రామకృష్ణ, శేషు సాగర్, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.